# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
27-6-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 95

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# వెనెజువెలా జంట భూకంపాలు..

## 589కు చేరిన భూకంప మృతుల సంఖ్య

**క్రమంగా పెరుగుతోన్న మృతుల సంఖ్య**

ఇంకా దొరకని 40వేల మంది ఆచూకీ

భవన శిథిలాల కింద అనేక మంది!?

వెనెజువెల వ్యాప్తంగా తీవ్ర విధ్వంసం

సహాయం కోసం ముందుకొచ్చిన దేశాలు



**కారకాస్, (క్రైమ్ మిర్రర్):** దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాను భారీ భూకంపాలు వణికించాయి. సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు శక్తిమంతమైన భూప్రకంపనలతో దేశవ్యాప్తంగా తీవ్ర విధ్వంసం చోటుచేసుకుంది. ఈ ప్రకృతి విపత్తులో మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు 235 మంది మృతి చెందినట్లు

3లో

## వందేళ్లలో ఎప్పుడూ చూడని విధ్వంసం!

వెనిజులాలో శక్తివంతమైన భూకంపాలు

రాజధాని కారకాస్‌లో భారీ విధ్వంసం

కొనసాగుతున్న సహాయక, రెస్క్యూ చర్యలు

అత్యవసర పరిస్థితి ప్రకటించిన ప్రభుత్వం

# టిడిపికి మరో కేంద్ర మంత్రి పదవి!

ఈసారి రాయలసీమకు కేటాయింపు

రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యం

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లేదా బైరెడ్డి శబరికి అవకాశం





**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** కేంద్ర మంత్రివర్గ విస్తరణ పై వార్తలు జోరందుకుంటున్నాయి. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో భారీ ప్రక్షాళన ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాది కీలకమైన రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అందుకే ఆయా రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇస్తూ క్యాబినెట్ పునర్వ్యవస్థీకరిస్తారని ఢిల్లీ సర్కిల్స్ లో టాక్ నడుస్తోంది. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు సైతం ప్రాధాన్యం ఇస్తారని తెలుస్తోంది.

2లో

# కేంద్ర క్యాబినెట్ భారీ ప్రక్షాళన!


## ఈనెల 28 లేదా 29న విస్తరణ

అరడజను మందికి పైగా అవుట్

కీలక నేతల శాఖల మార్పు

రాష్ట్రపతితో హోం శాఖ మంత్రి అమిత్ షా భేటీ

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** కేంద్ర మంత్రివర్గ విస్తరణ పై జోరుగా ఊహాగానాలు రేగుతున్నాయి. ఏ క్షణంలోనైనా ప్రధాని నరేంద్ర మోడీ మంత్రి వర్గాన్ని విస్తరిస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో



2లో

# తెలంగాణ కొత్త సీఎస్‌గా ఐఏఎస్ సంజయ్ జాజు

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి

జూన్ 30తో ముగియనున్న రామకృష్ణారావు పదవీ కాలం




హైదరాబాద్, జూన్26(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో అత్యున్నత స్థాయిలో ఒక కీలక మార్పు చోటుచేసుకుంది. రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితులయ్యారు. ప్రస్తుతం సీఎస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కె. రామకృష్ణారావు సుదీర్ఘ పదవీ కాలం పొడిగించిన గడువుతో సహా జూన్ 30తో ముగియనుంది. అదే రోజున సంజయ్ జాజు రాష్ట్ర అత్యున్నత బ్యూరోక్రాటిక్ పదవిని స్వీకరించనున్నారు.

# విశాఖలో భారీ పర్యాటక ప్రాజెక్ట్!

సింగపూర్ తరహాలో అడ్వెంచర్ కారిడార్

నైట్, జంగిల్ సఫారీల ఏర్పాటు

వీఎంఆర్డీఏ భారీ ప్రణాళిక



2,3లో

# ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ విప్లవం

ప్రజల జీవన ప్రమాణాల పెంపు


డిజిటల్ పురోగతితో ఆర్థిక సాధికారత

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడి

నెదర్లాండ్స్ క్వీన్ మాక్సిమాతో భేటీ

డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై చర్చ





2లో

# జైలుకు బండి భగీరథ్!

ఈనెల 20న మధ్యంతర బెయిల్ పై విడుదల

ఇంజనీరింగ్ పరీక్షలు పూర్తి కావడంతో తిరిగి సరెండర్

# తిరుపతికి 2 బుల్లెట్ ట్రైన్స్!!

హైదరాబాద్-చెన్నైమార్గం గుండా తిరుపతి

ప్రత్యేక బుల్లెట్ రైలు లింక్ కారిడార్ ప్రతిపాదన

ప్రతిపాదనకు లభించిన ప్రాథమిక అంగీకారం





# మాజీ కాగానే తాజా పదవి!

సి ఎస్ గా రిటైర్ అయిన వెంటనే సలహాదారు పదవి

తెలంగాణలో కొనసాగుతున్న సంస్కృతి

కెసిఆర్ బాటలోనే రేవంత్

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలుగు రాష్ట్రాల్లో వింత వైఖరి నడుస్తోంది. పదవీ విరమణ చేస్తున్న ప్రతి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి సలహాదారు పదవి ఇవ్వడం ఆనవాయితీగా మారుతోం ది. తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావును సీఎం సలహాదారుడిగా పదవి కట్టబెట్టేందుకు నిర్ణయించారు. ఈనెల 30న ఆయన పదవీ విరమణ చేయనున్నారు.



2లో

# తాడిపత్రి ఉద్రిక్తం!

వైసీపీ నేత కేతిరెడ్డి పెద్దారెడ్డి హౌస్ అరెస్ట్

జెసి ప్రభాకర్ రెడ్డి సవాళ్లతో రోజంతా సాగిన హైడ్రామా



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** అనంతపురం జిల్లా తాడిపత్రి మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. శుక్రవారం రోజు అంతా హైడ్రామా నడిచింది.




# తెలంగాణ కొత్త సీఎస్‌గా ఐఏఎస్ సంజయ్ జాజు

ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక అభ్యర్థన మేరకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆయన్ను కేంద్ర సర్వీసుల నుండి రిలీవ్ చేసి మాతృ కేడర్‌కు పంపిన మరుసటి రోజే ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.సంజయ్ జాజుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేంద్రంలోనూ అత్యంత సమర్థుడైన అధికారిగా పేరుంది. 1992 బ్యాచ్ తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన.. గతంలో ఉమ్మడి ఏపీలో ఐటీ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా పనిచేసినప్పుడు నేటికీ ప్రజలకు అందుబాటులో ఉన్న విప్లవాత్మక డిజిటల్ సేవలైన మీసేవ , మున్సిపల్ పరిధిలో సౌకర్యం ప్రాజెక్టులను డిజైన్ చేసి అమలు చేసిన ఘనత సాధించారు. అంతేకాకుండా, గతంలో ఉమ్మడి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా, విభజన తర్వాత ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రతినిధిగా పలు హోదాల్లో సేవలందించి క్షేత్రస్థాయి పరిపాలనపై తిరుగులేని పట్టు సాధించారు.సంజయ్ జాజు గత 13 ఏళ్లుగా కేంద్ర సర్వీసుల్లో డెప్యుటేషన్‌పై అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర రక్షణ ఉత్పాదక శాఖ , కేంద్ర సమాచార-ప్రసారాల శాఖ సెక్రటరీగా దేశ డిజిటల్, రక్షణ రంగాల విధాన నిర్ణయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణకు తిరిగి వచ్చే ముందు ఆయన కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. కేంద్రంలో సుదీర్ఘ కాలం పనిచేయడం వల్ల ఢిల్లీ సర్కిళ్లలో గల ఉన్నతాధికారులు, వివిధ మంత్రిత్వ శాఖలతో ఆయనకు ఉన్న బలమైన నెట్‌వర్క్ రాష్ట్ర ప్రయోజనాలకు ఎంతగానో ఉపయోగపడనుందని సచివాలయ వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ విరమణ తరుణంలో రేసులో జయేష్ రంజన్, వికాస్ రాజ్ వంటి పలువురు సీనియర్ల పేర్లు వినిపించినప్పటికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాత్రం సంజయ్ జాజు వైపే మొగ్గు చూపారు. దీనికి ప్రధాన కారణం ఆయనకున్న క్లీన్ ఇమేజ్ , వివాదరహిత ట్రాక్ రికార్డ్. రాష్ట్రంలో గుణాత్మక మార్పులు, పాలనా సంస్కరణలు తేవాలని భావిస్తున్న రేవంత్ రెడ్డికి.. ఐటీ, డిజిటల్ పరిపాలనలో ఎక్స్‌పర్ట్ అయిన జాజు అయితేనే కరెక్ట్ అని భావించారు. అంతేకాకుండా, కేంద్ర నిధుల సాధనలోను, కేంద్ర-రాష్ట్రాల మధ్య పెండింగ్ జలవివాదాలు, విభజన సమస్యల పరిష్కారంలో జాజుకు ఢిల్లీలో ఉన్న సీనియారిటీ మరియు పట్టు రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీరామరక్షగా మారుతుందని సీఎం గట్టిగా విశ్వసించారు. దాదాపు 13 ఏళ్ల తర్వాత మాతృ రాష్ట్రానికి తిరిగి వస్తున్న సంజయ్ జాజుకు సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించగానే పలు సవాళ్లు ఎదురుకానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గ్యారెంటీల అమలు, రాష్ట్ర ఆర్థిక వనరుల సమీకరణ, పారిశ్రామిక అభివృద్ధి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పరిపాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టించాల్సి ఉంటుంది. ఒకవైపు ఐటీ విజనరీగా, మరోవైపు కఠినమైన టాస్క్ మాస్టర్‌గా పేరు తెచ్చుకున్న సంజయ్ జాజు.. రాబోయే రోజుల్లో తెలంగాణ బ్యూరోక్రసీని ఏ విధంగా లీడ్ చేస్తారనేది సచివాలయ ఉద్యోగ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

# ఆర్థిక సమ్మిళితం డిజిటల్ పురోగతి



న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి (ఫైనాన్షియల్ హెల్త్), నెదర్లాండ్స్ రాణి అయిన క్వీన్ మాక్సిమా గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ఈ కీలక భేటీలో, భారతదేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థిక సేవలు సామాన్యులకు ఏ విధంగా మరింత సులభంగా, సరసమైన ధరల్లో అందుబాటులోకి వచ్చాయనే అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయి. ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సామాన్య పౌరుల జీవన ప్రమాణాలను ఏ విధంగా మారుస్తున్నాయో ఇద్దరు నేతలూ సుదీర్ఘంగా సమీక్షించారు. ధాని మోదీ తన (ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ సమావేశం గురించి వివరిస్తూ, ఆర్థిక సమ్మిళితంలో ప్రపంచవ్యాప్తంగా బలమైన గొంతుకగా ఉన్న క్వీన్ మాక్సిమాను కలవడం సంతోషంగా ఉందని తెలిపారు. భారతదేశంలో ఆధార్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ , ప్రధాన మంత్రి జన్-ధన్ యోజన వంటి డిజిటల్ పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నడిచే డిజిటల్ విప్లవం.. ప్రజల జీవన ప్రమాణాల్ని ఏ విధంగా పెంచుతోందో వారు చర్చించారు. ఈ డిజిటల్ విధానాలు లక్షల మంది ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి, ఆర్థిక సాధికారత కల్పిస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. భారతదేశం సాధించిన ఈ సాంకేతిక, ఆర్థిక సమ్మిళిత అనుభవాలను ప్రపంచంలోని ఇతర భాగస్వామ్య దేశాలతో పంచుకోవడానికి భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు భారతదేశ మోడల్ ఒక ఖర్చు-తక్కువ, సులభతరమైన మార్గదర్శకంగా నిలుస్తుందని భారత ప్రభుత్వం పదేపదే తెలియజేస్తోంది. ఐక్యరాజ్యసమితి ఫైనాన్షియల్ హెల్త్ అడ్వకేట్‌గా తన మూడు రోజుల భారత పర్యటనలో భాగంగా క్వీన్ మాక్సిమా.. ముంబై, న్యూఢిల్లీలను సందర్శించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, భారతదేశం ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో అద్భుతమైన ప్రగతిని సాధించిందని ప్రశంసించారు. ఒకప్పుడు కేవలం బ్యాంకింగ్ సేవలు అందించడం పైనే దృష్టి ఉండగా, ఇప్పుడు ఈ సాంకేతికతను ఉపయోగించి ప్రజల వాస్తవ ఆర్థిక ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరచాలన్నది ప్రధాన అంశంగా మారిందని ఆమె అన్నారు. ముంబై పర్యటనలో క్వీన్ మాక్సిమా కొందరు సాధారణ ప్రజలు, నర్సులు, యువతతో ముఖాముఖి చర్చలు జరిపారు. వారు తమ ఆర్థిక నిర్వహణ, బడ్జెటింగ్, పొదుపు కోసం డిజిటల్ యాప్‌లను ఎలా ఉపయోగిస్తున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలను ఉచితంగా అందించే 'జన్ ధన్' పథకం లబ్ధిదారులతో కూడా ఆమె ముచ్చటించి వారి సాధక బాధకాలను విన్నారు. డిజిటల్ చెల్లింపులు, సబ్సిడీల నేరు బదిలీ వంటి కార్యక్రమాలతో భారతదేశం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. భవిష్యత్తులో అందరికీ సురక్షితమైన, అనుకూలమైన ఆర్థిక వ్యవస్థను సృష్టించడంలో క్వీన్ మాక్సిమా, ప్రధాని మోదీ మధ్య జరిగిన ఈ చర్చలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

# కేంద్ర క్యాబినెట్ భారీ ప్రక్షాళన!



(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈనెల 28 లేదా 29న కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. అమిత్ షా మంత్రివర్గ విస్తరణ పై చర్చించేందుకే ద్రౌపది ముర్ముతో సమావేశం అయినట్లు ప్రచారం నడుస్తోంది. అనుకూలమైన తేదీలపై ఆయన చర్చించినట్లు తెలుస్తోంది.

**చాలామందికి ఉద్వాసన..**

కేవలం కొత్త వారిని తీసుకోవడం మాత్రమే కాదు చాలామందిని తప్పిస్తారన్న ప్రచారం కూడా సాగుతోంది. ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శాఖ మార్పు ఉంటుందని తెలుస్తోంది. ఆమెకు విద్యాశాఖ కేటాయిస్తారని చర్చ నడుస్తోంది. మరోవైపు కొత్తగా మంత్రివర్గంలోకి ఆర్బీఐ మాజీ గవర్నర్, ప్రధాని ముఖ్య కార్యదర్శి శక్తి కాంత దాస్ కు చాన్స్ ఉంటుందన్న టాప్ నడుస్తోంది. మరోవైపు కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ ను సైతం మళ్లీ తీసుకుంటారని సమాచారం. ఎన్డీఏకు మద్దతు తెలిపిన శివసేనకు ఈసారి మంత్రివర్గంలో చోటు లభించే అవకాశం ఉంది. ఆ పార్టీ ఎంపీ శ్రీకాంత్ షిండేకు మంత్రి పదవి లభించనుంది.

**కొత్తగా వీరికే..**

కొత్త మంత్రుల జాబితాలో ఎంపీలు అరుణ్ గోవిల్, విష్ణు దత్ శర్మ, జనార్దన్ సింగ్ సిగ్రీవాల్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఆ కారణంతోనే ప్రస్తుత ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరిని క్యాబినెట్ నుంచి తప్పించే అవకాశం ఉంది. పంజాబ్ లో పార్టీ బలోపేతం కోసం రవ్ నీత్ బిట్టు స్థానంలో తరుణ్ చుగ్ కు స్థానం కల్పించనున్నారు. ప్రస్తుత కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రతాప్ రావు జాదవ్, మనోహర్లాల్ ఖట్టర్ శాఖల మార్పు ఖాయమని తెలుస్తోంది. ధర్మేంద్ర ప్రధాన్, హర్దీప్ సింగ్ పూరి లతోపాటు ఓ అరడజను మంది సహాయ మంత్రులను మంత్రివర్గం నుంచి తప్పించే ఛాన్స్ కనిపిస్తోంది.

# తాడిపత్రి ఉద్రిక్తం!

వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. మరోవైపు టిడిపి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి సైతం సవాల్ విసిరారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు తాడిపత్రి పట్టణాన్ని మోహరించారు. దీంతో హై టెన్షన్ నెలకొంది.

**ధర్నాకు సిద్ధం**

తాడిపత్రిలో వైసీపీ శ్రేణులపై దాడులు జరుగుతున్నాయి.. వాటికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శుక్రవారం ఉదయం స్థానిక గాంధీ బొమ్మ దగ్గర ధర్నాకు పిలుపునిచ్చారు. అయితే దీనికి అనుమతులను నిరాకరించారు పోలీసులు. అయినప్పటికీ ధర్నా చేసి తీరుతానని కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రకటించారు. భారీ ఎత్తున వైసీపీ శ్రేణులను సమీకరించారు. ఈ విషయం తెలుసుకున్న జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రిలో పెద్దారెడ్డి ఎలా అడుగుపెడతాడో చూస్తానని సవాల్ చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం నడిచింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఇరు వర్గాలను శాంతి పరిచే ప్రయత్నాలు చేశారు. ఈ నేపథ్యంలో పెద్ద రెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు పోలీసులు. వైసీపీ శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

**జెసి హెచ్చరిక..**

అయితే పోలీస్ చర్యలతో పాటు పెద్దారెడ్డి వైఖరిని తీవ్రస్థాయిలో తప్పుపట్టారు జెసి ప్రభాకర్ రెడ్డి. పెద్దారెడ్డిని అరెస్టు చేయకుండా హౌస్ అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి బయటకు వస్తే తన ప్రతాపం చూపిస్తానంటూ సవాల్ చేశారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు టిడిపి కార్యకర్తలను హత్య చేశారని.. కాళ్లు చేతులు విరగ్గొట్టారని.. అప్పుడు ఇదే పెద్దారెడ్డి ఏం చేశాడని ప్రశ్నించారు. ముందుగా టిడిపి కార్యకర్తలకు, వారి కుటుంబాలకు క్షమాపణలు చెప్పి లేంపలు వేసుకోవాలని సూచించారు. తాడిపత్రిలో ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు..

# జైలుకు బండి భగీరథ్!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ ను మళ్లీ చర్లపల్లి జైలుకు తరలించారు పోలీసులు. కొద్దిరోజుల కిందట కండిషన్ బెయిల్ పై ఆయన విడుదలైన సంగతి తెలిసిందే. ఫోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనను ఇంజనీరింగ్ పరీక్షలు రాయడం కోసం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఆ బెల్ గడువు ముగియడంతో పోలీసులు భగీరథ్ ను తిరిగి చర్లపల్లి జైలుకు తరలించారు. భగీరథ 17 ఏళ్ల అమ్మాయిని మోసం చేసి.. మానసికంగా వేధించి.. ఫామ్ హౌస్ కు తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించినట్లు.. లైంగికంగా వేధింపులకు గురిచేసినట్లు ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటినుంచి కేసు నడుస్తూనే ఉంది.

**మే 16న అరెస్ట్..**

మే 16న పేట్ బషీరాబాద్ పోలీసులు భగీరథ్ ను అదుపులోకి తీసుకున్నారు. అప్పటినుంచి అతడు చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. అయితే ఆయన బెయిల్ కోసం ఆయన తరుపు న్యాయవాదులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. కానీ కోర్టు మాత్రం బెయిల్ మంజూరు చేయలేదు. ప్రస్తుతం ఇంజనీరింగ్ చదువుతున్న ఆయనకు పరీక్షలు ఉండడంతో బెయిల్ మంజూరు చేయాలని న్యాయవాదులు కోరడంతో ఈనెల 20న మధ్యంతర బెయిల్ మంజూరు అయింది. పరీక్షలు ముగియడంతో.. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు పూర్తి చేసి.. కట్టుదిట్ట పైన భద్రత నడుమ చర్లపల్లి జైలుకు తరలించారు.

**కీలక దశలో దర్యాప్తు**

ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కీలక దశలో ఉంది. కేసు విచారణ సాధారణ ప్రక్రియలోనే కొనసాగుతోంది. హై ప్రొఫైల్ కేసు కావడంతో పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపడుతోంది. పలుమార్లు బెయిల్ పిటిషన్ కోర్టులో తిరస్కరణకు గురైంది. అయితే విద్యార్థి కావడంతో మానవతా దృక్పథంతో.. ఆయన భవిష్యత్తును పరిగణలోకి తీసుకొని మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది కోర్ట్. అయితే కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకొని భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశారు. నిందితుడి తండ్రి కేంద్ర మంత్రి కావడంతో రాజకీయంగా కూడా ఈ కేసు సంచలనంగా మారింది. అయితే ముందు ఈ కేసు ఎలా ముందుకు వెళ్తుందో చూడాలి.



# మాజీ కాగానే తాజా పదవి!

ఆయన స్థానంలో 1992 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నిమిత్తలయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు కూడా జారీ చేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ విరమణ చేస్తున్న రామకృష్ణారావుకు సీఎం సలహాదారు పదవి దాకడం విశేషం.

**గతంలో గౌరవంగా వీడ్కోలు..**

అయితే రాష్ట్రానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులుగా పదవీ విరమణ చేస్తే వాళ్లు.. శేష జీవితం వైపు అడుగులు వేసేవారు. గౌరవప్రదంగా వీడ్కోలు తీసుకుని పక్కకు తప్పుకునేవారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉండే వారికి పదవీకాలం పొడిగింపులు ఇచ్చేవారు కాదు. కానీ మారుతున్న రాజకీయ సమీకరణలతో ఇప్పుడు సిఎస్ లుగా ఉండే వారికి సీఎంలు వీలైనంత కాలం పొడిగింపులు ఇప్పించడం పరిపాటిగా మారింది. ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావుకు కూడా సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు పది నెలల పాటు పొడిగింపు ఇచ్చింది కేంద్రం. ఇప్పుడు సైతం పొడిగింపు అడిగిన సాంకేతికపరంగా వీలు కుదరదని చెప్పడంతోనే.. కొత్త వారి నియామకం జరిపారు. ఆయనకు సలహాదారు పదవి ఇచ్చారు.

**అప్పట్లో కెసిఆర్..**

గతంలో కెసిఆర్ తన అధికార గణాన్ని తనకు ఇష్టం వచ్చినట్టు వాడుకున్నారు. తన హయాంలో పనిచేసిన రాజీవ్ శర్మ, ఎస్కే జోషి, సోమేశ్ కుమార్ వంటి పలువురు ఐఏఎస్ అధికారులు రిటైర్ అయిన వెంటనే వారికి క్యాబినెట్ హోదాతో కూడిన సీఎం ముఖ్య సలహాదారు పదవులు ఇచ్చారు. ప్రగతి భవన్ లోనే ఉంచుకున్నారు. అయితే దీనిని విపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ తప్పు పట్టింది. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ పద్ధతిని పాటిస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గత సిఎస్ శాంతి కుమారి రిటైర్ కాగానే... ఆమెను విస్మరించకుండా ప్రతిష్టాత్మక పోస్టింగ్ ఇచ్చారు. ఇప్పుడు రామకృష్ణారావు విషయంలో కూడా అదే కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన వారికి ప్రభుత్వానికి సంబంధించి ఎన్నో అంతర్గత విషయాలు, పాలనాపరమైన రహస్యాలు, వివాదాస్పద జీవోల గురించి తెలుస్తాయి. అందుకే పదవీ విరమణ చేసిన వారిని.. అదే స్థాయిలో కొలువుల్లో ఉంచితే మంచిది అని భావించి ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది.

# టిడిపికి మరో కేంద్ర మంత్రి పదవి!

(మొదటి పేజీ తరువాయి)

ఏపీలో తెలుగుదేశం పార్టీకి మరో మంత్రి పదవి ఇవ్వడం ఖాయమని టాక్ నడుస్తోంది. ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు ఇచ్చింది కేంద్రం. కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర మంత్రులుగా ఉన్నారు. ఇప్పుడు టిడిపికి ముచ్చటగా మూడో పదవి రానున్నట్లు తెలుస్తోంది.

**ఇప్పటికే రెండు ప్రాంతాలకు..:** కేంద్ర మంత్రివర్గంలో తెలుగుదేశం పార్టీకి అవకాశం వస్తే రాయలసీమకు ఈసారి పదవి కేటాయిస్తారని ప్రచారంలో ఉంది. క్యాబినెట్ హోదాలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు కింజరాపు రామ్మోహన్ నాయుడు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ఆయనకు క్యాబినెట్ హోదాతో పదవి దక్కింది. ఇంకోవైపు కోస్తాంధ్రకు చెందిన పెమ్మసాని చంద్రశేఖర్ కు సహాయ మంత్రి పదవి దక్కింది. అందుకే ఈసారి రాయలసీమకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది.. నెల్లూరు, ప్రకాశం తో పాటు రాయలసీమ ఉమ్మడి జిల్లాలను.. గ్రేటర్ రాయలసీమగా పిలుస్తారు. అందుకే ఇప్పుడు ఆ రీజియన్కు కేంద్ర మంత్రి పదవి కేటాయిస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం ఉంది. అందున రెడ్డి సామాజిక వర్గానికి ఈసారి ఛాన్స్ ఉంటుందన్న టాక్ తెలుగుదేశం వర్గాల నుంచి వినిపిస్తోంది.

**గ్రేటర్ రాయలసీమ జోన్ గా.:** గ్రేటర్ రాయలసీమలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎంపీలు ఇద్దరు ఉన్నారు. నెల్లూరు నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నారు. మంచి బలమైన నేతగా గుర్తింపు పొందారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగిన ఆయన జగన్మోహన్ రెడ్డిని విభేదించి మొన్నటి ఎన్నికల ముందు టిడిపిలో చేరారు. ఆర్థికంగా మంచి స్థితి మంతులు. నెల్లూరు జిల్లాలో వైసీపీని ఖాళీ చేయించడంలో ఆయన పాత్ర ఉంది. అటువంటి ప్రభాకర్ రెడ్డికి కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే రెడ్డి సామాజిక వర్గం సానుకూలంగా మారుతుంది అన్న అభిప్రాయం చంద్రబాబులో ఉంది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భార్య ప్రశాంతి రెడ్డి కోవూరు టిడిపి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆ దంపతుల్లో ఒకరికి మంత్రి పదవి ఖాయమన్న టాక్ ఎప్పటినుంచో ఉంది. అందుకే చంద్రబాబు ఆయనకు అవకాశం ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

**మహిళా నేతగా.:** మరోవైపు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మొన్నటి ఎన్నికల్లో ఆమె టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. మంచి దూకుడు కలిగిన మహిళ నేతగా పేరు తెచ్చుకున్నారు. సీనియర్ నేత బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె. రాజశేఖర్ రెడ్డి సుదీర్ఘకాలం టిడిపిలో కొనసాగారు. ఆయన తండ్రి శేషశైనా రెడ్డి సైతం టిడిపిలోనే కీలక పదవులు చేపట్టారు. రెడ్డి సామాజిక వర్గం కావడం, ఆ పై మహిళా నేత కావడంతో శబరి కి కలిసి వచ్చే అంశం. మరి చంద్రబాబు ఈ ఇద్దరిలో ఎవరికి అవకాశం ఇస్తారో చూడాలి.

# వెనెజువెలా జంట భూకంపాలు..



వెనెజువెలా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4,300 మంది గాయపడినట్లు తెలిపింది. అనేక మంది భవన శిథిలాల కింద చిక్కుకుపోవడంతో సహాయక బృందాలు వారిని వెలికితీసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాయి. అధికారుల సమాచారం ప్రకారం, ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40 వేల మంది ఆచూకీ తెలియడం లేదు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. రాజధాని కారకాస్‌తో పాటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో భూప్రకంపనలు సంభవించినప్పటికీ, తీర ప్రాంత నగరమైన లా గువేరాలో అత్యధిక నష్టం వాటిల్లింది. భూకంపం ధాటికి అక్కడి పరిస్థితి దయనీయంగా మారింది. ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల వివరాల ప్రకారం, లా గువేరాలో 100కు పైగా భవనాలు పూర్తిగా కూలిపోయాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించడం, వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడం అత్యంత క్లిష్టంగా మారిందని వారు తెలిపారు. భారీ కాంక్రీట్ శిథిలాలను తొలగించేందుకు ప్రత్యేక యంత్రాలను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సుమారు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా నేలమట్టమైనట్లు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖలను అప్రమత్తం చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ విపత్తు సమయంలో తమ దేశానికి అండగా నిలిచిన ప్రపంచ దేశాలకు డెల్సీ రోడ్రిగ్స్ కృతజ్ఞతలు తెలిపారు. మానవతా దృక్పథంతో సహాయక చర్యల్లో భాగస్వాములవుతున్న అన్ని దేశాలకు వెనెజువెలా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ప్రపంచ దేశాలు చూపుతున్న సంఘీభావం తమకు ఎంతో ధైర్యాన్ని ఇస్తోందని ఆమె అన్నారు. భూకంపం అనంతరం సమాచార మార్పిడిని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. అత్యవసర సమాచారాన్ని ప్రజలకు త్వరగా చేరవేయడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని సూచించారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వెనెజువెలాలో 'ఎక్స్' సామాజిక మాధ్యమ వేదికను మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. 2024లో అప్పటి ప్రభుత్వం ఈ మైక్రోబ్లాగింగ్ వేదికపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, వెనెజువెలాకు అంతర్జాతీయంగా భారీగా సహాయం అందుతోంది. అమెరికా 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని పంపనున్నట్లు ప్రకటించింది. ఇందుకోసం రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసినట్లు తెలిపింది. స్పెయిన్, జర్మనీ, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలు కూడా వైద్య బృందాలు, సహాయక సిబ్బంది, అత్యవసర సామగ్రిని పంపేందుకు ముందుకొచ్చాయి. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని సజీవంగా రక్షించేందుకు సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న ప్రభుత్వం, బాధితులకు అవసరమైన అన్ని విధాల సహాయాన్ని అందించేందుకు చర్యలు చేపడుతోంది.

# వందేళ్లలో ఎప్పుడూ చూడని విధ్వంసం!

కారకాస్, జూన్26(ఆర్ఎన్ఎ): లాటిన్ అమెరికా దేశమైన వెనిజులాలో గురువారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) రెండు పవర్‌ఫుల్ భూకంపాలు పెను విధ్వంసాన్ని సృష్టించాయి. భారీగా నష్టాన్ని మిగిల్చాయి. రాజధాని కారకాస్‌తో సహా పలు ప్రాంతాల్లో భవనాలు పేకమేడల్లా కుప్ప కూలిపోవడంతో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ప్రకృతి విధ్వంసానికి భారీ నష్టం వాటిల్లినట్లు నివేదికలు వెలువడ్డాయి. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం, గత 100 సంవత్సరాలలో వెనిజులాను తాకిన అత్యంత శక్తివంతమైన భూకంపాల్లో ఇది ఒకటిగా చెబుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం లక్ష మంది వరకు మరణించి ఉండవచ్చు. భూకంపం తరువాత, యూఎస్ పసిఫిక్ సునామీ హెచ్చరిక కేంద్రం ప్యూర్టో రికో, యూఎస్, బ్రిటిష్ వర్జిన్ దీవులు, అరుబా, కురాకో, బొనైర్ తీరాలకు సునామీ హెచ్చరికను జారీ చేసింది. అయితే, పరిస్థితిని అంచనా వేసిన తరువాత సుమారు గంట తర్వాత ఆ హెచ్చరికను ఉపసంహరించుకున్నారు.రాజధాని కారకాస్‌లోని అల్టమీరా, చకావో ప్రాంతాలలో అనేక భవనాలు కూలిపోయినట్లు నివేదికలు వెలువడ్డాయి. సహాయక బృందాలు వెంటనే రెస్క్యూ, పునరావాస చర్యలను ప్రారంభించాయి. చకావో ప్రాంతం నుంచి కనీసం 18 మందిని సజీవంగా బయటకు తీశారు.ఫాల్కన్ రాష్ట్రంలో 22 మంది గాయపడినట్లు నిర్ధారించారు. పదిహేను మంది ఇంకా గల్లంతయ్యారు. స్థానిక అధికారులు సహాయక, గాలింపు చర్యలను కొనసాగిస్తున్నారు. తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రభుత్వం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని చెప్పారు. అత్యవసర పరిస్థితిని ప్రకటించి, అంతర్జాతీయ సహాయం కోరతామని అన్నారు.యుఎస్ జియోలాజికల్ సర్వే తన ప్రాథమిక అంచనాలో, విస్తృత ప్రాణనష్టం, అపారమైన విధ్వంసం సంభవించవచ్చని పేర్కొంది. మృతుల సంఖ్య లక్ష వరకు ఉండవచ్చని ఆ సంస్థ అంచనా వేసింది. అయితే, మొత్తం మరణాలు, గాయపడిన వారి సంఖ్యను ఇంకా అధికారికంగా విడుదల చేయలేదు.ముందస్తు జాగ్రత్త చర్యగా మైకేటియా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. పలు పాఠశాలలను మూసివేశారు. అయితే, చమురు ఉత్పత్తికి గానీ, ఇంధన మౌలిక సదుపాయాలకు గానీ పెద్ద నష్టం జరిగినట్లు నిర్ధారణ కాలేదు.వెనిజులా కరేబియన్ ప్లేట్, దక్షిణ అమెరికా ప్లేట్ కలిసే చోట ఉంది, అందువల్ల అక్కడ తరచుగా భూకంపాలు సంభవిస్తుంటాయి. ఏడాదిలో ఒకసారైనా పెద్ద భూకంపం సంభవించే ప్రమాదం ఉంది.మార్చి 26, 1812న, కారకాస్, మెరిడాలో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ సమయంలో వెనిజులా స్పెయిన్ నుంచి స్వాతంత్ర్యం కోసం పోరాడుతోంది. ఖూ+టూ ప్రకారం, ఈ భూకంపంలో సుమారు 30 వేల మంది మరణించారు. దేశ చరిత్రలోనే అత్యంత వినాశకరమైన భూకంపంగా దీనిని పరిగణిస్తారు.1967 జూలై 29న కారకాస్‌లో 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. అనేక బహుళ అంతస్తుల భవనాలు కూలిపోయాయి. దాదాపు 200 నుంచి 300 మంది మరణించారు. దీని తర్వాత, దేశంలో భవన నిర్మాణ నిబంధనలను మరింత కఠినతరం చేశారు.

# తిరుపతికి 2 బుల్లెట్ ట్రైన్స్!!

తిరుపతి, జూన్26(ఆర్ఎన్ఎ): దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన హైస్పీడ్ బుల్లెట్ రైలు ప్రాజెక్టుల మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కీలక కేంద్రంగా మారనుంది. హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ కారిడార్‌ను రాజధాని అమరావతి మీదుగా నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్హెచ్ఎస్ఆర్సీఎల్) సానుకూలంగా స్పందించింది. అదే సమయంలో చెన్నై-బెంగళూరు కారిడార్‌లోని చిత్తూరును, హైదరాబాద్-చెన్నై మార్గంలోని తిరుపతితో అనుసంధానించే ప్రత్యేక బుల్లెట్ రైలు లింక్ కారిడార్ ప్రతిపాదనకు సైతం ప్రాథమిక అంగీకారం లభించింది. ఈ కీలక నిర్ణయంతో దక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాలన్నీ ఒకే నెట్‌వర్క్‌తో అనుసంధానమయ్యే అద్భుత అవకాశం ఏర్పడింది. హైదరాబాద్-అమరావతి-చెన్నై హైస్పీడ్ కారిడార్ మొత్తం 760.09 కిలోమీటర్ల మేర మూడు రాష్ట్రాల మీదుగా విస్తరించనుంది. ఇందులో తెలంగాణలో 180.32 కిలోమీటర్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా 518.54 కిలోమీటర్ల మేర మార్గం ఉండనుంది. తమిళనాడులో 61.23 కిలోమీటర్ల మేర ఈ మార్గం సాగుతుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 18 స్టేషన్లను ప్రతిపాదించారు. తెలంగాణలో హైదరాబాద్, శంషాబాద్ సహా ఆరు స్టేషన్లు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి వంటి ప్రధాన నగరాలతో కలిపి తొమ్మిది స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు.రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు చిత్తూరు-తిరుపతి మధ్య సుమారు 65 కిలోమీటర్ల పొడవున ప్రత్యేక హైస్పీడ్ లింక్ కారిడార్ ఏర్పాటును ఎన్హెచ్ఎస్ఆర్సీఎల్ క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. దీనికోసం తుది స్థల నిర్ధారణ సర్వే, వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీకి సంస్థ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నివేదిక సిద్ధమైన వెంటనే కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు పంపి తుది ఆమోదం తీసుకోనున్నారు. ఈ లింక్ కారిడార్ అందుబాటులోకి వస్తే, బెంగళూరు నుంచి చిత్తూరు, తిరుపతి మీదుగా అమరావతి వరకు నేరుగా బుల్లెట్ రైలులో ప్రయాణించే వెసులుబాటు కలుగుతుంది.మరోవైపు 306 కిలోమీటర్ల పొడవైన చెన్నై-బెంగళూరు హైస్పీడ్ కారిడార్‌లో చిత్తూరు ప్రధాన స్టేషన్‌గా నిలవనుంది. ఇందులో తమిళనాడులో 133 కిలోమీటర్లు, కర్ణాటకలో 101 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో 72 కిలోమీటర్ల మార్గం ఉండనుంది. మూడు రాష్ట్రాల్లో కలిపి మొత్తం ఏడు స్టేషన్లను ప్రతిపాదించారు. ఈ నెట్‌వర్క్ పూర్తయితే పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాలకు ఊహించని రీతిలో భారీ ఊతం లభిస్తుంది.

# అపరేషన్ అమిస్టాడ్

**వెనెజువెలాకు భారత్ ఆపన్నహస్తం.. రెండు విమానాల్లో సహాయ సామగ్రి**

న్యూఢిల్లీ,జూన్26: భూకంపాలతో అతలాకుతలమైన వెనుజువెలాకు భారత్? ఆపన్నహస్తం అందించింది. ఆపరేషన్? అమిస్టాడ్? పేరుతో ఆ దేశానికి భారీ సహాయక కార్యక్రమాన్ని చేపట్టింది. రెండు వాయుసేన విమానాల్లో సహాయక సామాగ్రి, వైద్యబృందాన్ని పంపింది. ?కు వెనుజువెలాకు సహాయం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ మిషన్?కు 'ఆపరేషన్? అమిస్టాడ్?' అని నామకరణం చేసినట్లు విదేశాంగ మంత్రి జైశంకర్? ఎక్స్? వేదికగా పేర్కొన్నారు.వెనుజువెలాకు అత్యవసర సాయాన్ని అందించేందుకు, భారత వైమానిక దళానికి చెందిన రెండు జ-17 విమానాలు ఈ రోజు ఆ దేశానికి బయలుదేరాయి. ఈ సహాయక సామగ్రిలో భారత సైన్యానికి చెందిన ఫీల్డ్ హాస్పిటల్ యూనిట్, 35 టన్నులకు పైగా సహాయక సామాగ్రి, మందులు, వైద్య పరికరాలు ఉన్నాయి.

# విశాఖలో భారీ పర్యాటక ప్రాజెక్ట్!

**క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం:** ఏపీలో పర్యాటక ప్రాంతం అంటే ముందుగా గుర్తొచ్చేది విశాఖపట్నం. సుందరమైన నగరంగా విశాఖకు ఎంతో ప్రత్యేకత ఉంది. సువిశాల స్థిర ప్రాంతం, ఆ పైతివాచీ పరిచినట్టు పచ్చదనం.. అందమైన మన్య ప్రాంతం విశాఖ జిల్లా సొంతం. ఇప్పటికే చూడ చక్కటి పర్యాటక ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి. పర్యాటకంగా కూడా సాగరనగరం ఎంతో అభివృద్ధి చెందుతోంది. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టు కేటాయింపుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. మరోవైపు విశాఖ నగరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని విశాఖ మెట్రోపాలిటన్ రీజినల్ డెవలప్మెంట్ అథారిటీ భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

**సమీకృత సాహస కారిడార్ గా..**

సింగపూర్ లోని ప్రసిద్ధ మాందాయ్ వైల్డ్ లైఫ్ రిజర్వ్ ను ఆదర్శంగా తీసుకుని నైట్ సఫారీ, జంగిల్ సఫారీలను అభివృద్ధి చేయాలని విఎంఆర్డిఏ నిర్ణయించింది. భారీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా కైలాసగిరి, ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాల, కంబాలకొండ రక్షిత అటవీ ప్రాంతాలను ఒకే సమీకృత సాహస కారిడార్ గా మార్చనున్నారు. అదే జరిగితే దేశంలోనే విశాఖ పర్యాటకంగా మరింత గుర్తింపు సాధిస్తుంది. ప్రస్తుతం కైలాసగిరి, జూలాజికల్ పార్క్ ప్రాంతాలను, కంబాలకొండ అడవితో అనుసంధానం చేసి.. వన్యప్రాణి సంరక్షణ, ఎంటర్టైన్మెంట్ తో పాటు పర్యావరణ అభివృద్ధిని ఒకేసారి సాధించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా తెలుస్తోంది.


**భారీ అక్వేరియం ఏర్పాటు..**

ఈ అరుదైన ప్రాజెక్టులో వైవిధ్యమైన జంతువులు, పక్షులు, జలచరాలతో కూడిన భారీ అక్వేరియం, రాత్రి సమయంలో సఫారీలు, జంగిల్ సాహసాలు, రైన్ ఫారెస్ట్ అడ్వెంచర్స్ వంటి అనేక ఆకర్షణలను ఏర్పాటు చేయనున్నారు. సింగపూర్ తరహాలో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నారు. తద్వారా భారీగా ఆదాయం సమకూర్చుకోవాలన్నదే లక్ష్యంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు ముందడుగు వేశారు. టెండర్ ప్రక్రియలో కొన్ని రకాల ఇబ్బందులు ఎదురయ్యాయి. కానీ బెంగళూరుకు చెందిన ఇంటిగ్రేటెడ్ డిజైన్ సంస్థ, సింగపూర్ కు చెందిన మాందాయ్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్మాణానికి ముందుకు వచ్చాయి. ఇప్పటికే విశాఖ నగరంలోని మూడు ప్రాంతాలను చూసి అధ్యయనం చేశాయి. విఎంఆర్డిఏతో అవగాహన ఒప్పందం కుదుర్చుకొని ప్రాజెక్టు డిజైన్, పనుల వేగవంతం పై దృష్టిపెట్టాయి. మొత్తానికి అయితే ఈ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే పర్యాటకంగా విశాఖ నగరం దేశంలోనే అగ్ర జాబితాలో చేరనుంది.

# సమిష్టిగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దాం

**భారత్-యూఎస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో నిర్ణయం**

న్యూఢిల్లీ,జూన్26: భారత్, అమెరికా సంబంధాలలో కీలక పరిణామం జరిగింది. ఇరు దేశాల వ్యూహాత్మక సాంకేతిక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే ప్రయత్నంలో భాగంగా భారత్, అమెరికాలు ఒక రహస్య రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించాయి. ఈ మీటింగ్‌లో ఇరు దేశాల సీనియర్ ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక నాయకులు పాల్గొని ఏఐ, సెమీకండక్టర్ సరఫరా గొలుసులు, కీలక ఖనిజాల రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ సమావేశంలో కలిసికట్టుగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దామని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఈ మీటింగ్ ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ అమెరికాలోని భారత రాయబార కార్యాలయం శుక్రవారం ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. "చిప్స్, కీలక ఖనిజాలు, ఏఐ రంగాలలో పనిచేస్తున్న భారతీయ, అమెరికన్ కంపెనీల బృందాన్ని ఉద్దేశించి అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్రా, ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్, వాణిజ్య శాఖ డిప్యూటీ అండర్ సెక్రటరీ బిల్ గైడెరా ప్రసంగించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని యూఎస్‌లోని ఇండియన్ ఎంబసీ యూఎస్ఐఎస్పీఎఫ్, సిల్వరాడో పాలసీ యాక్సిలరేటర్ (పరిశోధనా సంస్థ)తో కలిసి నిర్వహించింది. ఈ మీటింగ్‌లో జరిగిన చర్చలలో విదేశాంగ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నాగరాజ్ నాయుడు, యూఎస్ఐఎస్పీఎఫ్ అధ్యక్షుడు ముకేశ్? అఘి, ఇంధన శాఖ డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ క్రిస్టోఫర్ సల్దానా కూడా పాల్గొన్నారు. పెట్టుబడి వాతావరణాన్ని బలోపేతం చేయడం, ఏఐ రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించడంపై ఈ రౌండ్ టేబుల్ సమావేశం దృష్టి సారించింది" అని అమెరికాలోని ఇండియన్ ఎంబసీ ఎక్స్ పోస్టులో పేర్కొంది. కొద్ది రోజుల క్రితం అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా పెట్టుబడి విస్తరణ, సరఫరా గొలుసు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల గురించి చర్చించడానికి అగ్రశ్రేణి కార్పొరేట్, టెక్నాలజీ నాయకులతో పలు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు.


GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్



## ఎడిటోరియల్



పర్యావరణ విధ్వంసం కూడా భూకంపాలకు కారణమై ఉండొచ్చని నిపుణులు కొందరు అభిప్రాయ పడుతున్నారు. జాపన్ భూకంపాలకు నిలయం. అయితే ఇప్పుడు వెనిజువెలాలో జరిగిన భూకంప విలయం అంతా ఇంతా కాదు. ఏకకాలంలో పలు దేశాల్లో భూకంపాలు ఆందోళనకు గురిచేశాయి. ఇవి మానవులకు హెచ్చరిక కావాలి. వెనెజువెలాలో సంభవించిన రెండు భారీ భూకంపాలు అక్కడి ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఒక్క నిమిషం వ్యవధిలో రెండు తీవ్ర భూకంపాలు రావడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయి. ఇకపోతే లాటిన్ అమెరికా దేశం వెనెజువెలాలో సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ విలయంలో మృతులు అంతకంత కూ పెరుగుతుండగా గల్లంతైన వారి సంఖ్య వేలల్లో ఉండటం విచారకరం. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 235 మంది బలైనట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4300 మంది గాయపడి నట్లు తెలిపింది. భవన శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకున్నట్లు పేర్కొంది. ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40వేల మంది జాడ తెలియరాలేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వెనెజువెలా రాజధాని కారకాస్ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఈ భూప్రకంపనలు సంభవించాయి. అయితే, అత్యంత తీవ్రంగా ప్రభావితమైన లా గువేరాలో మాత్రం పరిస్థితి దయనీయంగా ఉంది. భూకంపం ధాటికి ఈ తీర నగరం అతలాకుతలమైంది.ఇక్కడ 100కు పైగా భవనాలు నేలమట్టమైనట్లు సహాయక చర్యల్లో పాల్గొన్న ఐరాస ప్రతినిధులు వెల్లడించారు. వీటి కింద చిక్కుకున్నవారిని గుర్తించడం కూడా కష్టతరంగా మారిందని పేర్కొన్నారు. శిథిలాలను

# వెనిజువెలా విలయం!

తొలగించడానికి చాలా సమయం పడుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా శిథిలాల దిబ్బగా మారినట్లు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు. భూకంపం నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని ఐరాస ప్రతినిధులు వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. సోషల్ మీడియాతో ప్రజలు కీలక సమాచారాన్ని వేగంగా తెలుసుకోగలుగుతారని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వెనెజువెలా పౌరులకు 'ఎక్స్' అందుబాటులోకి వచ్చింది. 2024లో మదురో అధికారంలో ఉన్నప్పుడు ఈ మైక్రోబ్లాగింగ్ సైట్‌ను నిషేధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ క్లిష్ట సమయంలో వెనెజువెలాను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకు వస్తున్నాయి. 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని అందిస్తామని అమెరికా ప్రకటించింది. దీన్ని తరలించేందుకు ఇప్పటికే రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసింది. స్పెయిన్,జర్మనీ,ఫ్రాన్స్, స్విట్జర్లాండ్,నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశాలు కూడా సహాయక సిబ్బంది, వైద్య సిబ్బంది, మానవతా సాయం అందించేందుకు సిద్ధమయ్యాయి. ఈ భూకంపాల ప్రభావం భారత్‌పై కూడా తీవ్రంగా పడనుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల వాణిజ్యపరంగా ఆదేశంతో పలు ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు దెబ్బతిన్న వెనిజువెలాతో మనకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో వెనెజువెలా నుంచి భారత్ చమురు దిగుమతులను గణనీయంగా పెంచింది. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో భారత చమురు శుద్ధి సంస్థలు ఇటీవల వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లను పెంచాయి. ఏప్రిల్, మే నెలల్లో భారత్‌కు ప్రధాన చమురు సరఫరాదారుల్లో ఒకటిగా వెనెజువెలా ఎదిగింది. ఈ పరిస్థితుల్లో భూకంపం వల్ల అక్కడి ఎగుమతి వ్యవస్థకు అంతరాయం కలిగితే భారత్‌పై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భూ÷ఔకంపం కారణంగా వెనెజువెలా నౌకాశ్రయాల కార్యకలాపాలు దెబ్బతినడం, విద్యుత్ అంతరాయాలు, రవాణా వ్యవస్థలో సమస్యలు, అత్యవసర ఆంక్షలు అమలులోకి రావడం వల్ల చమురు ట్యాంకర్ల రాకపోకలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీంతో సరుకు రవాణా ఖర్చులు, బీమా ప్రీమియంలు, నౌకల నిరీక్షణ వ్యయాలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్‌కు వెనెజువెలా చమురు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు ఉన్నాయి. భూకంప ప్రభావం ఎక్కువకాలం కొనసాగితే ఆ పెట్టుబడుల నిర్వహణ, ఉత్పత్తి కార్యకలాపాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే వెనిజువెలా కోలుకుంటేనే మళ్లీ వ్యాపార కార్యకలాపాలు ముమ్మరం కానున్నాయి. అందువల్ల అప్పటి వరకు భారత్ వ్యాపారాలకు దెబ్బగానే భావించాలి.

**మనిషి జీవితంలో విముక్తి అంటే ఏమిటి అని ఎప్పుడైనా, ఏకాంత వేళల్లో ఆలోచించారా? ఎంతో మంది దీని కోసం, ఆ దివ్య ప్రశాంతత కోసం కొండలు ఎక్కుతారు, అలల ఉప్పెనలను తట్టుకుంటూ సముద్రాలు దాటుతారు, ఖండాతరాలు దాటి దేశాలు తిరుగుతారు. కానీ, సుదీర్ఘ ప్రయాణం ముగిశాక, అలసటతో కూడిన నిశ్శబ్దంలో చివరికి వారికి బోధపడేది ఒకే ఒక మహాసత్యం విముక్తి అనేది బాహ్య ప్రపంచంలో ఎక్కడా లేదు, అది కేవలం మన అంతరంగంలో, మన మనసులోనే నిక్షిప్తమై ఉంది. యుగాలుగా గురువులు, మహాత్ములు, సనాతన తత్త్వవేత్తలు గొంతెత్తి చాటిన ఈ నిరపేక్ష నిజాన్ని మనం ఆధునిక కాలపు వేగంలో నేటికీ విస్మరిస్తూనే ఉన్నాం. బాహ్య సౌకర్యాల వెనుక పరుగులు తీస్తూ, ఆత్మసంతృప్తిని కోల్పోతున్నాం.**

# మనసే ఒక జైలు... మనసే ఒక స్వర్గం!

ఒక సాధారణ రైతు పొలంలో నీళ్ళు లేకపోతే, తీవ్రమైన దాహాన్ని, పంట అవసరాన్ని తీర్చుకోవడానికి మైళ్ళ దూరంలో ఉన్న నదికి వెళ్ళి కావిడితో నీళ్ళు తీసుకొస్తాడు. కానీ, దురదృష్టవశాత్తూ అతనికి తెలియని విషయం ఏమిటంటే, ఆ పొలంలోనే, ఆ నేల పొరల కిందే భూగర్భ జలాలు పుష్కలంగా ఉన్నాయని! అతను అనవసరంగా దూరం వెళ్ళినట్టే, నేటి తరం కూడా శాంతి, సుఖం, పరమానందభరితమైన విముక్తి కోసం బాహ్య ప్రపంచంలోని వస్తువులలో, వ్యక్తులలో వెతుకుతోంది అవన్నీ మన లోపల, మన హృదయ కుహరంలోనే అమూల్యమైన నిధిలా దాగి ఉన్నా కూడా! ఇది కేవలం పుస్తకాల్లో చదువుకునే తాత్త్విక మాట కాదు, నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ అనుభవపూర్వకంగా తెలుసుకోవలసిన పరమ జీవన సత్యం.మనం ప్రతిరోజూ మనకు తెలియకుండానే ఎన్నో అదృశ్య బంధాలలో, మానసిక సుడిగుండాలలో చిక్కుకుంటాం. భయం, అహంకారం, అసూయ, ద్వేషం, అత్యాశ ఇవన్నీ బాహ్య శత్రువులు కావు, మనకు మనమే మన మనసులో వేసుకుంటున్న బలమైన ఇనుప సంకెళ్ళు. ఒక ఉన్నతమైన వ్యక్తిని లేదా ఒక అధికార పదవిని కోల్పోవడం వల్ల కలిగే తీవ్రమైన బాధ, నిజానికి ఆ పదవి దూరం కావడం వల్ల రాదు అది అప్పటివరకు ఆ పదవి చుట్టూ తాను ఎంతో అపురూపంగా నిర్మించుకున్న మిథ్యా అహంకార భావన ఒక్కసారిగా కూలిపోవడం వల్ల వస్తుంది. అంటే, గమనిస్తే బాధ అనేది బయటి పరిస్థితుల వల్ల కలిగింది కాదు, లోపల మన ఆలోచనల వల్ల పుట్టింది. మరి సమస్యే లోపల ఉన్నప్పుడు, దానికి విముక్తి కూడా లోపలే వెతకాలి కదా?

దీనికి చారిత్రక సాక్ష్యాలు ఎన్నో ఉన్నాయి. ప్రముఖ మనస్తత్వవేత్త విక్టర్ ఫ్రాంకిల్ నాజీల కాలంలో, అత్యంత క్రూరమైన కాన్సంట్రేషన్ క్యాంపులలో (నిర్బంధ శిబిరాల్లో) మరణంతో పోరాడుతున్నప్పుడు కూడా తన మానసిక స్వేచ్ఛను అద్భుతంగా కాపాడుకున్నారు. శారీరకంగా ఆయన శరీరం ఇనుప గదుల చెరలో ఉన్నా, ఆయన ఆలోచనా ప్రపంచం, మనసు మాత్రం అనంతమైన ఆకాశంలా స్వేచ్ఛగా విహరించింది. ఆ నరకప్రాయమైన అనుభవాల నుండి ఆయన ప్రపంచానికి అందించిన ఒక మహావాక్యం మనిషి నుండి అతనికి ఉన్న సమస్తాన్ని లాక్కోవచ్చు, కానీ ఒకే ఒక్క విషయాన్ని మాత్రం ఎవరూ తీసుకోలేరు. ఏ రకమైన క్లిష్ట పరిస్థితిలోనైనా తన వైఖరిని, తన ఆలోచనా విధానాన్ని స్వయంగా ఎంచుకునే అత్యున్నత స్వేచ్ఛ. ఇది మన అంతర్గత విముక్తి యొక్క అసలైన నైజం.నేటి ఆధునిక మనిషికి ఎదురవుతున్న అత్యంత భయంకరమైన శత్రువు, మానసిక రుగ్మత నిరంతర ఆందోళన. రేపు ఏం జరుగుతుందో, కెరీర్ ఏమైపోతుందో అని ఈ రోజు రాత్రి ప్రశాంతంగా నిద్రపోలేకపోవడం, అసలు ఎప్పటికీ జరగని ఊహాజనిత నష్టాలను గురించి ముందుగానే విచారపడటం ఇవన్నీ మనసు తనకు తానుగా సృష్టించుకుని, బందీగా మారిన సంకెళ్ళు. ఒక అంతర్జాతీయ ధ్యానశాస్త్ర పరిశోధనా అధ్యయనం ప్రకారం, సాధారణ మనిషి మనసు దాదాపు 47 శాతం సమయం వర్తమానాన్ని వదిలేసి, ఎప్పుడో జరిగిపోయిన గతం లోనో లేదా ఊహల్లో ఉండే భవిష్యత్తు లోనో నిరంతరం సంచరిస్తూ ఉంటుంది. ఆ 47 శాతం విలువైన సమయం అంతా అతడు తన స్వంత ఆందోళనల జైలులో, తానే ఖైదీగా శిక్ష అనుభవిస్తూ ఉంటాడు.నిజమైన విముక్తి అంటే ఈ అశాంతి, ఆందోళనల నుండి శాశ్వత విడుదల పొందడమే. కేవలం ఈ వర్తమాన క్షణంలో, ఈ ఇప్పుడు అనే అద్భుత సమయంలో సంపూర్ణంగా జీవించడమే అసలైన స్వేచ్ఛ. ఆ స్వేచ్ఛను ఆస్వాదించడానికి కొండలకో, కోనలకో ఎక్కడికీ పారిపోవలసిన అవసరం లేదు కేవలం ఒక నిశ్శబ్దమైన ప్రశాంత స్థలంలో ప్రశాంతంగా కూర్చుని, లోపల కదులుతున్న తన ఆలోచనల ప్రవాహాన్ని తటస్థంగా గమనించడం మొదలుపెడితే చాలు. అదే అసలైన ధ్యానం, అదే మహర్షులు చెప్పిన ఆత్మవిచారణ.మన మహోన్నత



తెలుగు సాహిత్యం, సంప్రదాయం ఈ సత్యాన్ని యుగయుగాలుగా అనేక రీతుల్లో మనకు చాటిచెప్పాయి. భక్తి కవి పోతన తన భాగవతంలో మనమే సురపురమ్ము, మనమే నరకమ్ము అని ఎంతో స్పష్టంగా, సూటిగా ప్రస్తావించారు. స్వర్గమూ, నరకమూ అనేవి మరణానంతరం వెళ్ళే వేరే లోకాలు కావు మన మనసు యొక్క ఆలోచనా స్థితినే బట్టి ఈ భూమిపై మన జీవితం స్వర్గంలా ఆనందమయంగా లేదా నరకంలా బాధాకరంగా మారుతుంది. ప్రజాకవి వేమన పద్యాలు కూడా ఇదే నిజాన్ని పామరులకు సైతం అర్థమయ్యేలా తేటతెలుగులో చెప్పాయి మనసు నిర్మలమైన మహిమ వేరుగ నుండు అంటూ మనసు స్వచ్ఛతను కొనియాడారు.రామదాసు గారి ఆర్తితో కూడిన కీర్తనలు, నాదబ్రహ్మ త్యాగరాజ స్వామి వారి దివ్య కృతులు వీటన్నింటిలోనూ అంతర్లీనంగా ఒకే ఒక దివ్య స్వరం వినిపిస్తుంది. భగవంతుడు బాహ్య ప్రపంచంలో ఎక్కడో రాతి విగ్రహాల్లో కాదు, మన హృదయ కమలంలోనే కొలువై ఉన్నాడు. ఆ అంతర్యామిని తెలుసుకోవడమే, ఆ అనుభూతిని పొందడమే నిజమైన మోక్షం లేదా విముక్తి. అంటే మన పూర్వీకులు సాధించిన అతిగొప్ప పరమార్థ జ్ఞానం ప్రకారం, ఆ విముక్తి ద్వారాలు మన లోపలే ఉన్నాయన్నమాట.నేటి హడావిడి, యాంత్రిక జీవితంలో మనిషికి బయటి ప్రపంచంలో అపారమైన విజయాలు లభిస్తున్నాయి పెద్ద ఉద్యోగం, విలాసవంతమైన ఇల్లు, ఖరీదైన కారు, సమాజంలో ఉన్నతమైన హోదా. కానీ, లోపల చూస్తే ప్రశాంతత కరువైంది. రాత్రిపూట హాయిగా నిద్రపోవడానికి మాత్రలు వేసుకోవాల్సిన పరిస్థితి. ఒంటరిగా ఒక్క క్షణం ఉండటానికి కూడా భయం. చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటేనే ఏదో తెలియని భద్రతా భావం, లేదంటే ఒంటరితనం వెంటాడుతుంది. ఈ సామాజిక పరిణామాలన్నీ చూస్తే ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది ఆధునిక మనిషి బాహ్య ప్రపంచాన్ని, సాంకేతికతను జయించాడు కానీ, తన స్వంత మనసును మాత్రం జయించలేకపోయాడు. అందుకే ఎన్ని ఉన్నా అతనికి నిజమైన విముక్తి కలగడం లేదు.మనం నిజంగా విముక్తి వైపు అడుగులు వేయాలంటే, ముందుగా మన మనసు యొక్క నైజాన్ని, దాని చంచలత్వాన్ని అర్థం చేసుకోవాలి. మనసు అనేది ఒక స్వచ్ఛమైన అద్దం లాంటిది దానిపై అహంకారం, భయం, క్రోధం, అసూయ అనే అజ్ఞానపు దుమ్ము దట్టంగా పేరుకుపోతే, అందులో మన నిజ స్వరూప ప్రతిబింబం అస్పష్టంగా, వికృతంగా కనిపిస్తుంది. సాధన ద్వారా ఆ దుమ్మును రోజురోజుకూ తుడిచి వేయడమే అసలైన ఆధ్యాత్మిక సాధన. ఎప్పుడైతే ఆ మలినాలు తొలగిపోతాయో, అప్పుడు ఆ స్వచ్ఛమైన మనసులో ప్రశాంతత, దివ్య ఆనందం ప్రతిఫలిస్తాయి అదే మన జీవితానికి లభించే నిజమైన విముక్తి.దీని కోసం కఠినమైన వ్రతాలు అవసరం లేదు, నిత్య జీవితంలో ఒక చిన్న ఆచరణాత్మక మార్పు చాలు. ప్రతిరోజూ ఉదయం నిద్ర లేవగానే కొంచెం సమయాన్ని మీ కోసం కేటాయించండి. మొబైల్‌కు దూరంగా, ప్రకృతి ఒడిలో నిశ్శబ్దంగా కూర్చుని, మీ లోపల వచ్చే ఆలోచనలను, భావోద్వేగాలను నిశితంగా గమనించండి. వాటిలో కొట్టుకుపోకుండా, అవి మంచివైనా, చెడ్డవైనా కేవలం ఒక సాక్షిగా, ప్రేక్షకునిలా చూడండి. ఇలా స్థిరంగా సాధన చేయడం ద్వారా, మీరు మీ మనసుకు బానిస కాదని, మీ ఆలోచనలకు మీరే సర్వాధికారి, యజమాని అనే పరమ సత్యం బోధపడుతుంది. ఆ అవగాహన కలగడమే విముక్తి మార్గంలో మీరు వేసే మొట్టమొదటి, బలమైన అడుగు! దీనితో పాటు ఇతరుల పట్ల క్షమాగుణం పెంచుకోవడం, అహేతుక కోపాన్ని గమనించి విడిచిపెట్టడం, ప్రకృతికి, తోటివారికి కృతజ్ఞతను అలవరచుకోవడం ఇవన్నీ మనసు అనే అద్దాన్ని నిత్యం శుభ్రం చేసే అద్భుతమైన మార్గాలు.చివరగా ఒక్క మాటలో చెప్పాలంటే మీరు అన్వేషిస్తున్న, కోరుకుంటున్న ఆ శాంతి, నిరతిశయ సుఖం, విముక్తి మీకు ఎక్కడో సుదూర తీరాలలో లేదు. అది మీలోనే, మీ శ్వాసలోనే శృతి లయలై ఉంది. బాహ్య ప్రపంచపు సందడిని కాసేపు ఆపి, కొంచెం అంతర్ముఖంగా, లోపలికి చూడండి. ఆ అంతర్గత చూపు మిమ్మల్ని మీకు ఒక నూతన కాంతిలో పరిచయం చేస్తుంది. ఆ ఆత్మ పరిచయమే అసలైన విముక్తి. కాబట్టి, గుర్తుంచుకోండి.ఆ విముక్తి బయట ఎక్కడా లేదు, కేవలం మీ మనసులోనే ఉంది!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

## ఎల్‌నినోతో తక్కువ వర్షపాతం

### కేంద్రం తాజా అంచనాలు

న్యూఢిల్లీ,జూన్26(ఆర్ఎన్ఎ): ఎల్ నినో ప్రభావం కారణంగా దేశంలో సాధారణం కంటే తక్కువగా వర్షాలు కురిసే 315 జిల్లాలను కేంద్ర వ్యవసాయ శాఖ గుర్తించింది. ఈ జిల్లాలు కలిగిన ఆయా రాష్ట్రాలు తమ అత్యవసర ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించింది. ఈ 315 జిల్లాల్లో 25 శాతం కంటే తక్కువ సాగునీటి వసతి కలిగిన 111 జిల్లాలను అత్యంత ప్రమాదకమైన కేటగిరీగా గుర్తించారు. 25 నుంచి 50 శాతంలోపు సాగునీటి వసతి ఉన్న మరో 76 జిల్లాలను మధ్యస్థ ప్రమాదకర కేటగిరీలో చేర్చగా, 50 శాతం కంటే ఎక్కువ సాగునీటి సౌకర్యం ఉన్న 128 జిల్లాలను సాపేక్షంగా తక్కువ ముప్పు ఉన్న ప్రాంతాలుగా పరిగణించారు. అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న జిల్లాలు ఎక్కువగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో కేంద్రీకృతమై ఉన్నాయి. మిగిలిన జిల్లాలు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, బీహార్, జార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. బలహీనమైన రుతుపవనాల ప్రభావాన్ని తట్టుకునేందుకు పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల సాగువైపు రైతులను ప్రోత్సహించాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. పంటల వైవిధ్యం, తేమ సంరక్షణ, సమర్థవంతమైన నీటి యాజమాన్యం వంటి వ్యూహాలను అనుసరించాలని తెలిపింది.

## ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం

### సర్ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలి

వరంగల్: ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం అని బిజెపి నేతలు అన్నారు. ఓటరు జాబితా సవరణ పక్రియ ప్రారంభం కాగా ఎన్యుమరేషన్ పంపిణీ పక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ద్వారా కచ్చితమైన సమాచారంతో కూడిన ఓటరు జాబితా తయారవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించేందుకు తమ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే పార్టీపరంగా బీఎల్ఏలను నియమించామని, వారు బూత్ స్థాయిలో ఓటర్లను కలుస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో మ్యాపింగ్ దాదాపు పూర్తయ్యిందని, హనుమకొండ వంటి పట్టణాల్లో మ్యాపింగ్ కొంత కష్టతరంగా మారిందనే సమాచారం పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్నామన్నారు. కానీ, ఓటరు మ్యాపింగ్ చేసేందుకు ఎన్నికల కమిషన్, బీఎల్‌వోలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. భారతదేశం ప్రజాస్వామ్యబద్ధంగా నడుస్తున్నదేశమని, ప్రజాస్వామ్యంలో ప్రజలు వారి ప్రతినిధులను ఓటు హకు ద్వారా ఎన్నుకొంటారని, నేడు జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన పక్రియ అని అన్నారు. ఓటరు విధిగా తన ఓటును 2002 ఓటర్ లిస్ట్ ప్రకారం మ్యాపింగ్ చేసుకోవాలని సూచించారు.

# హైదరాబాద్లో "నిరామయ తరంగ్" మాదకద్రవ్యాల నిరోధక విభాగం ఓరియంటేషన్ మరియు బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహణ





**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఐఎఫ్హైచ్ఈ హైదరాబాద్లో "నిరామయ తరంగ్" మాదకద్రవ్యాల నిరోధక విభాగం యొక్క ఓరియంటేషన్ మరియు బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన పెంపొందించడం, వ్యసనాలకు దూరంగా ఉండే ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన క్యాంపస్ వాతావరణాన్ని నిర్మించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. కార్యక్రమం ప్రారంభంలో "నిరామయ తరంగ్" యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "పవిత్రత యొక్క అల -- స్వేచ్ఛతో కూడిన జీవితం" అనే భావనతో రూపొందిన ఈ వేదిక, మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన, సామాజిక బాధ్యత, సామూహిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఉద్యమంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథులుగా ఐఎఫ్హైచ్ఈ హైదరాబాద్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కోటి రెడ్డి, ఫ్యూచర్ సిటీ పరిధిలోని మోకిలా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ సురేష్ గౌడ్, పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీమతి పద్మ, ఐబీఎస్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. వేణుగోపాల్ రావు, ఐఎఫ్హైచ్ఈ హైదరాబాద్ సంయుక్త రిజిస్ట్రార్ శ్రీ వి. మధుసూదన్ రావు, ఐబీఎస్ హైదరాబాద్ విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొఫెసర్ మాధవి గరికపర్తి మరియు ఐఎఫ్హైచ్ఈ అదనపు రిజిస్ట్రార్ శ్రీ సమద్ నూరుస్ పాల్గొని కార్యక్రమాన్ని తమ సాన్నిధ్యంతో గౌరవించారు. సభను ఉద్దేశించి మాట్లాడిన శ్రీ ఎస్. శ్రీనివాస్ రెడ్డి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తులు, కుటుంబాలు, సమాజం ఎదుర్కొనే తీవ్ర పరిణామాలను వివరించారు. యువత సరైన నిర్ణయాలు తీసుకోవడం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం, సమాజాన్ని వ్యసనరహితంగా తీర్చిదిద్దడంలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. యువతే సమాజం లో సానుకూల మార్పుకు మార్గదర్శకులుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖులు "నిరామయ తరంగ్" ప్రారంభాన్ని అభినందిస్తూ, మాదకద్రవ్యాల నిర్మూలనలో అవగాహన, నివారణ చర్యలు, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యత, నిజాయితీ, క్రమశిక్షణ, మానవతా విలువలను పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా బాధ్యతల స్వీకరణ నిర్వహించబడింది. ఇందులో కొత్తగా నియమితులైన "నిరామయ తరంగ్" కార్యవర్గ సభ్యులకు అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. అనంతరం వారు మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి పనిచేస్తామని, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ ఆరోగ్యకరమైన, సురక్షితమైన క్యాంపస్ వాతావరణాన్ని నెలకొల్పేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన దినోత్సవం సందర్భంగా ఐబీఎస్ హైదరాబాద్కు చెందిన ఎక్స్ప్రెషన్స్ థియేటర్ సొసైటీ ప్రత్యేక నాటికను ప్రదర్శించింది. ఈ నాటిక నిర్వహణకు ఇన్ఫినిటీ స్టూడియోస్ క్లబ్ మరియు సమావేశ్ క్లబ్ సహకారం అందించాయి. కార్యక్రమం మొత్తాన్ని నజారియా క్లబ్ డిజిటల్ రూపంలో చిత్రీకరించి నమోదు చేసింది.

**కొత్తగా నియమితులైన సభ్యులు:**

వినీత గారిమెళ్ల, సిరిషా నూటి, యజ్ఞేశ్ కులకర్ణి, నమ్రత శర్మ, శరణ్య వేమూరి, సాయి కృష్ణ గోపాల్, భువన్ శెట్టి, అభిజ్ఞ కరంపూడి, షేక్ సల్మీన్ సుల్తానా, ఎల్లాప్రగడ శ్రీకీర్తి, అనూషా రాజ్, కాకి రోహిత్, గీతిక శ్రీరాందాస్, ఇషితా సక్లానీ, హేమ్షిత పెనుమెత్స, శాంభవి శ్రేయ.

**ఆపరేషన్స్ కమిటీ సభ్యులు**


చందన్ గౌడ్, రాజేష్ నల్లమోతు, సత్యనారాయణ. కార్యక్రమం ముగింపులో కృతజ్ఞతా ప్రసంగం నిర్వహించి, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ముఖ్య అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "పవిత్రత యొక్క అల -- స్వేచ్ఛతో కూడిన జీవితం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న "నిరామయ తరంగ్", విద్యార్థుల్లో సానుకూల ఆలోచనలు, పరస్పర సహకారం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తూ మాదకద్రవ్యాల రహిత భవిష్యత్తు నిర్మాణానికి అంకితభావంతో పనిచేయనుంది.

# అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత



**చౌటుప్పల్,జూన్ 26,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని శుక్రవారం చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. చౌటుప్పల్ సీఐ జి.మన్మథ కుమార్ ఆదేశాల మేరకు పోలీసులు విధులు నిర్వహిస్తుండగా అక్రమంగా పశువుల రవాణా జరుగుతోందని వారికి అందిన సమాచారం మేరకు చౌటుప్పల్ పట్టణంలోని తంగడపల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. మహీంద్రా బొలెరో వాహనం నంబర్: టీఎస్ 29టీ 0342 నెంబర్ గల వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో మొత్తం 4 ఆవులు, 7 ఎద్దులను అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వాహనాన్ని నడుపుతున్న ఎస్కే అమీర్ (24) ను అదుపులోకి తీసుకొని విచారించగా, వాహన యజమాని ఎస్కే అక్రం సూచనల మేరకు కోదాడ సంతలో కొనుగోలు చేసిన పశువులను హైదరాబాద్లోని బహదూర్పుర ప్రాంతానికి తరలిస్తున్నట్లు తెలిపాడు. కేసు నమోచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్సైట్కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595




# ప్రజలకు అందుబాటులో యువ సర్పంచ్

### అభివృద్ధితో వెంకటాపూర్కు కొత్త ఊపు.. సమస్యల పరిష్కారంలో సేగ్యం వెంకటేష్ చొరవ

**మందమర్రి, జూన్ 26 (క్రైమ్ మిర్రర్):** మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సేగ్యం వెంకటేష్ యువ నాయకుడిగా గ్రామాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటున్నారు. పంచాయతీ పరిధిలో నెలకొనే సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పనులు వేగంగా పూర్తవుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా వెంకటాపూర్లో నెలకొన్న తాగునీటి సమస్యను సర్పంచ్ వెంకటేష్ వెంటనే మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి గ్రామంలో కొత్త బోర్ ఏర్పాటు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామికి గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ సేగ్యం వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించిన సర్పంచ్ వెంకటేష్, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో చురుకుగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు తన సొంత ఖర్చులతో కానుకలు అందిస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, "గ్రామాభివృద్ధే నా లక్ష్యం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న యువ సర్పంచ్ సేగ్యం వెంకటేష్పై గ్రామ ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.



మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ లో రెండవ రోజు బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

# రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇంచార్జిగా సదాల వెంకట్ రెడ్డి



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జిగా శివరాంపల్లికి చెందిన సదాల వెంకట్ రెడ్డిని నియమిస్తూ రాజేంద్రనగర్ నియోజ కవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి నియామక పత్రాన్ని వెంకట్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాజేంద్రనగర్ డివిజన్లో కాలనీల వారీగా సభ్యత్వ నమోదు చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సభ్యత్వం పొందిన వారికి పార్టీ అందించే ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా వర్తిస్తుందని వెల్లడించారు.

# నార్సింగి ప్రధాన రహదారిపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి ప్రధాన రహదారి పక్కన గల ఫుట్పాత్పై ఒక గుర్తుతెలియని వ్యక్తి శవమై పడి ఉన్నట్లు శుక్రవారం పోలీసులు గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం... లంగర్ హౌజ్ నుండి నార్సింగి వైపు వెళ్లే రహదారిలో, టాటా మోటార్స్ షోరూమ్కు ఎదురుగా ఉన్న ఫుట్పాత్పై ఒక వ్యక్తి మృతదేహం పడి ఉందని డైల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ సుమారు 32 నుండి 35 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తుతెలియని పురుషుడి మృతదేహం దిగంబరంగా పడి ఉంది. మృతుడు ఎవరనే కోణంలో పోలీసులు స్థానికులను విచారించగా... సదరు వ్యక్తి గత రెండు, మూడు రోజులుగా అదే పరిసర ప్రాంతాల్లో పిచ్చిపిచ్చిగా తిరుగుతున్నాడని వారు తెలిపారు. మృతదేహాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, అతను అప్పటికే మరణించినట్లు పోలీసులు నిర్ధారించారు. మృతుడి వివరాలు సేకరించేందుకు, శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని హైదరాబాద్లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న నార్సింగి పోలీసులు, మృతుని గుర్తింపు కోసం దర్యాప్తు జరుపుతున్నారు. మృతుడికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా తమకు తెలియజేయాలని పోలీసులు కోరారు.

# కిస్మత్పూర్లో హిందూ సామ్రాజ్య దినోత్సవం



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ 122 డివిజన్ పరిధిలో హిందూ సామ్రాజ్య దినోత్సవం కార్యక్రమాన్ని భగత్సింగ్ శాఖ కిస్మత్పూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలకృష్ణనగర్ భౌతిక హజరై హిందూ సామ్రాజ్య దినోత్సవం గురించి అప్పట్లో హిందువులు ఏ విదంగా అయితే దేశాన్ని హిందుత్వాన్ని కాపాడుతూ రాజ్యాధికారం సంపాదించారు అప్పటి పోరాట యోధులు ముఖ్యంగా చత్రపతి శివాజీ చేసిన సేవలు కొనియాడారు. అటువంటి అందించిన హిందూ సామ్రాజ్యాన్ని నేడు మనం ఆస్వాదిస్తున్నామని దీని పురస్కరించుకోని హిందూ సామ్రాజ్య దినోత్సవ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యనిర్వహక సభ్యులు, కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ముదిరాజ్, కిస్మత్పూర్ భగత్సింగ్ శాక సంఘ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శనివారం 27-6-2026

# బీపీఈడి కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన

## విద్యార్థులు విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి ..చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్

చౌటుప్పల్,జూన్ 26,క్రైమ్ మిర్రర్ : చౌటుప్పల్,తంగడపల్లి పరిధిలోని బీపీఈడీ కళాశాల విద్యార్థులకు శుక్రవారం యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని చౌటుప్పల్ సిఐ జి మన్మధ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ..మాదక ద్రవ్యాల వినియోగం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసం, వ్యక్తిత్వ వికాసం మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు. చెడు స్నేహాలతో మాదక ద్రవ్యాలకు సంబంధించిన ప్రలోభాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అదేవిధంగా విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు,స్నేహితులకు సమాజంలో డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు.ఎక్కడైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సూచించారు. విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ రహిత




సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా "రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ సొసైటీ" పేరుతో విద్యార్థులతో కలిసి అవగాహన రన్ నిర్వహించారు. ఈ రన్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సమాజానికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బీపీఈడీ కళాశాల ప్రిన్సిపాల్, ఎస్ఐ యాదగిరి, ఎస్సై అజయ్ భార్గవ్, అధ్యాపకులు, విద్యార్థులు, చౌటుప్పల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్‌కు ఘన స్వాగతం

## కోటపల్లి మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ సన్మానం

చెన్నూర్ జూన్ 27 (క్రైమ్ మిర్రర్) : చంచల్‌గూడ కేంద్ర కారాగారం నుంచి విడుదలైన చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, మాజీ పెద్దపల్లి ఎంపీ డాక్టర్ బాల్క సుమన్‌కు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ కోటపల్లి మండల సోషల్ మీడియా వారియర్స్ ఆధ్వర్యంలో బాల్క సుమన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బాపు నాయక్, రాజ్‌కుమార్ యాదవ్, పూనం చెందు, తిరుపతి, రమేష్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాల్క సుమన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో వ్యవహరించి 27 రోజుల పాటు చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో ఉంచిందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకుడికి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణే తెలంగాణ భవన్‌లో కనిపించిన భారీ జనసందోహానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా ఘనంగా మొహరం పండుగ వేడుకలు





గండిపేట(క్రైం మిర్రర్): నార్సింగి సర్కిల్ పరిధిలోని నెక్నాపూర్, మణికొండ, పుప్పాలగూడ ప్రాంతాల్లో మొహరం (పీర్ల) పండుగను ముస్లిం సోదరులు, మత పెద్దలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొహరం పండుగ అనేది కేవలం ఒక మతానికి చెందిన పండుగ మాత్రమే కాకుండా, హిందూ--ముస్లిం సోదరభావానికి, మత సామరస్యానికి ప్రతీకగా అనాదికాలం నుంచి కొనసాగుతూ వస్తోందన్నారు. పరస్పర గౌరవం, ఐక్యత, సోదరభావాన్ని చాటిచెప్పే ఈ పండుగ సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణ రెడ్డి, శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ బషీర్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు గంగాధర్, దస్తగిరి తదితరులు పాల్గొని ముస్లిం సోదరులకు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# పీర్ల చావిడి వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ఎంతో పవిత్రంగా నిర్వహించే పీర్ల పండుగను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలో గచ్చుబావి చౌరస్తా వద్ద, పాత గ్రామపంచాయతీ ముందు ఏర్పాటుచేసిన పీర్ల చావిడి వద్ద మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పేర్లను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పీర్లు ఏర్పాటు చేసే స్థలంలో వచ్చే పీర్ల పండుగ నాటికి అక్కడ షెడ్డు ఏర్పాటు చేస్తామని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, నాయకులు మక్బుల్, రమాకాంత్ రెడ్డి, గణేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, మబ్బు సాయిలు కేశవులు బంగారి రషీద్ ఎజాస్ శమీమ్ సుబ్బు దున్న సురేష్ కుమార్ నరేందర్ అబు బాకర్ తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

## సింగన్నగూడెం లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

## యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

యాదాద్రి జిల్లా,జూన్ 26,క్రైమ్ మిర్రర్ : యాదాద్రి జిల్లా, బోనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెం కాలనీలో డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెం డబుల్ బెడ్ రూమ్ కాలనీని అదనపు కలెక్టర్ సందర్శించి, కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కాలనీలో నిర్మాణ పనుల పురోగతి, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, విద్యుత్, అంతర్గత రహదారులు, డ్రైనేజీ తదితర అంశాలను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాలనీలో ఉన్న సమస్యలను



గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ అలివేలు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

## విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలి...

## యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు

యాదాద్రి జిల్లా,జూన్ 26,క్రైమ్ మిర్రర్ : విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. శుక్రవారం బోనగిరి పట్టణంలోని కేజీబీవీ పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, భోజన నాణ్యత, మరుగుదొడ్ల



నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, ఆరోగ్యం, ఇతర అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్,అధ్యాపకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫామ్‌లను నింపాలి

## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌కు రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ బొమ్మ రాములు ఎన్యూమరేషన్ ఫామ్‌ను శుక్రవార అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫామ్‌లు అందజేయాలని సూచించారు. ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫామ్‌ను మ్యాపింగ్ అయినట్లు అయితే అన్ని సరిగా ఉన్నవా సరి చూచికోని సంతకం చేసి ఫోటో అతికించి బిఎల్ఓకు అందజేయాలని మ్యాపింగ్ కాని వారు కూడా 2002 ఓటరు జాబితాలో పేరు చూసుకోని ఎన్యూమరేషన్ ఫామ్ పూర్తిగా నింపి ఫోటో, సంతకం చేసి అందజేయాలని కోరారు. అందరు ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బొమ్మ రాములు మాట్లాడుతూ బిఎల్‌వో ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫామ్ అందజేసేటట్లు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పది మంది బిఎల్‌వోలకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌వో రాహుల్‌రెడ్డి, బిఎల్‌వో సూపర్‌వైజర్ మౌనిక, నాయకులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్, సరికొండ వెంకటేష్, టి ప్రేమ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# పాండురంగానగర్‌లో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ పత్రాలను అందజేసిన అత్తాపూర్ డివిజ్ బీజేపీ అధ్యక్షుడు సులిగే వెంకటేష్

గండిపేట(క్రైం మిర్రర్): అత్తాపూర్ డివిజన్ పాండురంగానగర్‌లో ఎస్ఐఆర్‌లో భాగంగా డోర్ టూ డోర్ ఎన్యుమరేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజ్ బీజేపీ అధ్యక్షుడు సులిగే వెంకటేష్ పాల్గొని ప్రజలకు అందించారు.



ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ ఓటర్ ఫామ్‌లను నింపి దానికి ఫోటో జోడించి మళ్లీ బిఎల్‌వోలు తమ ఇంటికి వచ్చినప్పుడు వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, కార్యదర్శి విజయ్, స్వామి, వైస్ ప్రెసిడెంట్ ఉమా, కాంచన, జోషి, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 27-6-2026


# తెలంగాణ సంస్కృతికి ప్రతీక మొహరం పర్వదినం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## పటాన్‌చెరు బస్టాండ్‌లో షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 26:** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, గంగా-జమునీ తెహజీబ్‌కు మొహరం పర్వదినం ప్రతీక అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహరం పర్వదినాన్ని పురస్కరించుకుని జీఎంఆర్ యువసేన నాయకుడు షకీల్ ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్‌చెరు పట్టణ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొహరం త్యాగానికి, సహనానికి ప్రతీక అని, పీర్ల రూపంలో అమరవీరులను స్మరించుకునే ఈ పర్వదినం అన్ని మతాల ఐక్యత, సౌభ్రాతృత్వానికి చిహ్నమని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో కుల, మత భేదాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలంతా పరస్పర ప్రేమాభిమానాలు, సామరస్య భావంతో పండుగలను జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, మిరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను విమర్శిస్తే ఉపేక్షించేది లేదు

### రోడ్డు కోసం ఎప్పుడైనా ఎవరినైనా కలిసారా ?

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్కూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా క్షేత్రంలో ఉండే ప్రజా నాయకుడిగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను, ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్కూడ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం నర్కూడ గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం పూర్తి చేయనందుకు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష పార్టీలు రాస్తారోకో నిర్వహించాయి. దీన్ని ఖండిస్తూ ఆయన గ్రామ ఉపసర్పంచ్ నీరటి మహేష్ ముదిరాజ్, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పానది వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు స్వలాభం కోసం ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట చేసిన ప్లాన్ మార్చి టెక్నికల్ గా పానాది వద్ద బ్రిడ్జి నిర్మించాలని ఇరిగేషన్ ఆర్ అండ్ బి అధికారుల సూచన మేరకు మార్చారని తెలిపారు. ఈ కారణంగా కొంత ఆలస్యమైందన్నారు. రెండు చోట్ల కొద్ది దూరం రోడ్డు నిర్మాణం వదిలేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పనులు చేయడం కోసం తాను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఏ ఈ విజయ్, కాంట్రాక్టర్ నాగరాజు పది రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారన్నారు.




**రోడ్డు కోసం ఎప్పుడైనా ఎవరినైనా కలిసారా ?**

రోడ్డు బాగు కోసం ధర్నా చేస్తున్న ప్రతిపక్ష నాయకులు ఎన్నడైనా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను, సంబంధిత అధికారులను, మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. అవగాహన రాహిత్యంతో ధర్నాలు చేస్తే వచ్చేది ఒరిగేదేమీ ఉండదని తెలిపారు. కేటీఆర్ ఇటీవల శంషాబాద్ లో ఎస్ ఐ ఆర్ మీటింగ్ లో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక వాడలేదని ఇల్లు కట్టలేదని అన్నారని తెలిపారు. ఒక్క రాజేంద్రనగర్ నియోజకవర్గంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. నర్కూడ గ్రామంలో 125 ఇండ్లు మంజూరు అయితే 45 ఇండ్లు పూర్తి కాగా రెండో విడత 25 నుంచి 30 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. గ్రామంలో కోట్ల రూపాయల పనులు చేపట్టామన్నారు. గత 10 ఏండ్ల బి ఆర్ ఎస్ పాలనలో శంషాబాద్ మండలంలో ఎంతమందికి ఇండ్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. షాబాద్ , సీతారాం పూర్ చందన వెల్లి లో 2వేల ఎకరాల భూమి తీసుకుని ఎకరాకు 9 లక్షల చొప్పున ఇతరులకి ఇచ్చే 70 లక్షల అమ్ముకున్నారని అన్నారు. భూములు తీసుకున్నప్పుడు రోడ్డు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. శంషాబాద్ నుంచి షాబాద్ వరకు, అప్ప జంక్షన్ నుంచి తాండూర్ వరకు కాంగ్రెస్ హయాంలో రోడ్డు విస్తరణ వేగంగా జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డులు ఇంటింటికి సన్న బియ్యం, విద్యుత్తు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ సీఎం రేవంత్ రెడ్డి నిర్మిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కి, కేటీఆర్ కు కాలం చెల్లిందని కేటీఆర్ పగటి కలలు కనొద్దని హితవు పలికారు. వాస్తవాలు తెలుసుకోకుండా లేనిపోని ఆరోపణలతో సీఎం రేవంత్ రెడ్డి పైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పైన ఇష్టం ఇచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని ప్రతిపక్ష నాయకుల దాడులకు ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్కూడ, చౌదర్ గూడ ఉప సర్పంచ్ లు నీరటి మహేష్ ముదిరాజ్, ప్రేమ్ కుమార్, తొంట అశోక్ , హిరేకార్ శివాజీ , లింగం బిక్షపతి, చౌట రాజు, గూడెపు లక్ష్మణ్, లింగం నవీన్, రక్షిత్ గుండాల విశ్వనాథం, నీరటి అశోక్, మామిళ్ళ మల్లేష్, జాఫర్ భాయ్, విష్ణు, గుండాల మహేష్, కాలిము భాయ్, జగన్, జగదీశ్, సాయినాథ్, టిల్, పాండు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడలో డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన సదస్సు



**గండిపేట(క్రైం మిర్రర్):** యువతను, సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల మహమ్మారిపై రాజేంద్రనగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బండ్లగూడలోని 'కళామందిర్ సిల్క్' వేదికగా ఈ సదస్సు జరిగింది. రాజేంద్రనగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ముత్తు యాదవ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలు మరియు వాటికి దూరంగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు, యువతకు క్షుణ్ణంగా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 100 మందికి పైగా సభ్యులు ఈ సదస్సులో పాల్గొని, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ముత్తు యాదవ్ మాట్లాడుతూ యువత తమ బంగారు భవిష్యత్తును పాడుచేసే అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా తక్షణమే పోలీసులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, కళామందిర్ ప్రతినిధులు, నివాసితులు పాల్గొన్నారు.

# ఆటోలోనే గర్భిణీ ప్రసవం

భద్రాద్రి కొత్తగూడెం: ప్రభుత్వాలు మారుతున్నా ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతులు, వైద్య సౌకర్యాలు మాత్రం మెరుగుపడటం లేదు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో అర్ధరాత్రి వేళ ఒక గర్భిణీకి ఎదురైన అనుభవం ఇక్కడి వైద్య లీలలను కళ్ళకు కడుతోంది.పినపాక మండలం అమరారం గ్రామానికి చెందిన కలివేటి సంధ్య అనే గర్భిణీకి అర్ధరాత్రి అకస్మాత్తుగా పురిటి నొప్పులు వచ్చాయి. అత్యవసర సహాయం కోసం కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు ప్రయత్నించగా అది అందుబాటులో లేదు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన 108 వాహనాన్ని వేరే ప్రాంతానికి తరలించడమే దీనికి కారణం. విధిలేని పరిస్థితుల్లో వారు ఒక ఆటోను మాట్లాడుకుని సంధ్యను జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. తీరా అక్కడికి వెళ్లేసరికి పీహెచ్‌సీ తాళం వేసి ఉండటంతో వారి ఆశలు అడియాశలయ్యాయి. అక్కడి నుండి పినపాక పీహెచ్‌సీకి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే సంధ్య ఆటోలోనే ఒక బిడ్డకు జన్మనిచ్చింది. తొలి కాన్పు కావడంతో ఆమె పురిటి నొప్పులతో అల్లాడిపోయింది. తీవ్ర రక్తస్రావం కావడంతో నరకయాతన అనుభవించింది. ప్రస్తుతం మణుగూరులోని 100 పడకల ఆసుపత్రిలో తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. రాత్రి వేళల్లో పీహెచ్‌సీలు మూసి ఉంచడం, అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఏజెన్సీ ప్రాంతాల్లో నిరంతర అంబులెన్స్ సౌకర్యంతో పాటు, రాత్రి వేళల్లో కూడా పీహెచ్‌సీలలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## మహేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బండ్లగూడ జాగీరులో బీజేపీ ముఖ్యనాయకుల సమావేశం

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగీర్ లో మహాలింగం నివాసంలో బీజేపీ ముఖ్యనాయకుల సమావేశాన్ని బండ్లగూడ జాగీర్ బీజేపీ అధ్యక్షుడు మహేష్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్‌యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 28,29,30 తేదీలలో బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ తెలంగాణ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేసి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 28న శంషాబాద్‌లో జరగనున్న రంగారెడ్డి జిల్లా బీజేపీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీ నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే పార్టీ బలోపేతానికి ప్రతి బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా వివరించాలని సూచించారు. ఎస్ఐఆర్ సర్వే నేపథ్యంలో బీఎల్ఏలు, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండా ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమార్జున్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్‌యాదవ్, మల్లారెడ్డి, మహాలింగం, కిస్మత్పూర్ మాజీ ఉప సర్పంచ్ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్, నర్సింగ్‌రావు, శ్రీధర్‌రెడ్డి, వెంకటేష్, సాయియాదవ్, భాగ్య, అభినయ్, నాగరాజు, భతవంత్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ఈగ లక్ష్మణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సన్నిహితుడినంటూ బురిడీ

## ఓల్డ్ సిటీ గోల్డ్ మెన్ సూర్య భాయ్ అరెస్ట్



**గండిపేట(క్రైం మిర్రర్):** తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడినని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఆప్తమిత్రుడినని చెప్పుకుంటూ అమాయక ప్రజలను నమ్మించి లక్షలాది రూపాయలు కాజేస్తున్న ఒక నయా మోసగాడిని అత్తాపూర్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. 'ఓల్డ్ సిటీ గోల్డ్ మెన్ సూర్య భాయ్' (అసలు పేరు సూర్యకుమార్) గా చలామణీ అవుతున్న ఈ కిలాడీ నిందితుడు ఎట్టకేలకు పోలీసుల వలలో చిక్కాడు. పోలీసుల కథనం ప్రకారం... నిందితుడు సూర్యకుమార్ విదేశాల నుంచి అత్యంత తక్కువ ధరకే తులం బంగారం తెప్పించి ఇస్తానంటూ పలువురిని నమ్మించాడు. తనకు ఉన్న రాజకీయ, అధికారిక పరిచయాలను ఎరగా వేసి నగరంలోని పలువురి నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశాడు. రోజులు గడుస్తున్నా బంగారం ఇవ్వకపోగా, బాధితులు తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో నిందితుడు ముఖం చాటేశాడు. చివరకు తమను మోసం చేశాడని గ్రహించిన బాధితులు అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడు సూర్య భాయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి కీలక ఆధారాలను సేకరించి, ఈ మోసపూరిత వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో విచారణ జరుపుతున్నారు. ఇటువంటి తక్కువ ధరకే బంగారం ఇస్తామనే మోసపూరిత మాటలను, సెలబ్రిటీలు మరియు రాజకీయ నాయకుల పేర్లు చెప్పుకుని తిరిగే అపరిచిత వ్యక్తులను నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాలేరు నియోజకవర్గం స్థాయి నాలుగు మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** పాలేరు నియోజకవర్గంలోని నూతనంగా నియమితులైన నాలుగు మండల అధ్యక్షులచె కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలియజేశారు..ఖమ్మం జిల్లా క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేస్తూ ప్రజల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...



# నార్సింగి స్కూల్ భూ వివాదం

## నా కొడుకుపై తప్పుడు ఆరోపణలు- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ఆగ్రహం

**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి (మంచిరేవుల) పరిధిలో లీజుకు తీసుకున్న 'ది బాంబిని క్రీక్' స్కూల్ ప్రాంగణంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత వ్యవహారం మరియు భూ వివాదం స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది. ఈ వివాదంపై ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రెస్ మీట్ నిర్వహించి, స్కూల్ యాజమాన్యం చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తన కుమారుడు బొర్రా అభిలాష్‌పై కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తూ కేసు నమోదు చేయించారని ఆయన మండిపడ్డారు. మీడియా సమావేశంలో బొర్రా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... సదరు స్కూల్ నిర్వహణ కోసం తాము కేవలం స్థలాన్ని మాత్రమే లీజుకు ఇచ్చామని, అంతకుమించి స్కూల్ అంతర్గత వ్యవహారాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అయితే, స్థల యజమాని అయిన తమ ముందస్తు అనుమతి కానీ, మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారుల ప్రభుత్వ అనుమతులు కానీ లేకుండానే స్కూల్ ప్రాంగణంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని



తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాలపై తన కుమారుడు అభిలాష్ స్వయంగా మున్సిపల్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారని, ఆ కంప్లైంట్ ఆధారంగానే అధికారులు చట్టప్రకారం ఈ కూల్చివేతలు చేపట్టారని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు. తామే స్వయంగా ఫిర్యాదు చేయడంతో తట్టుకోలేక, స్కూల్ యాజమాన్యం యజమాని అనుమతి పత్రాలంటూ ఒక ఫేక్ లెటర్‌ను బయటకు తెచ్చి రాజకీయం చేస్తోందని ఆరోపించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తమ కుటుంబంపై బురదజల్లడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. స్కూల్‌కు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు ఇచ్చే అధికారం తమకు లేదని, తాము కేవలం లీజుదారులు మాత్రమేనని స్పష్టం చేశారు. స్కూల్ యాజమాన్యం తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి రాజకీయ బలాన్ని వాడుకుంటూ, అక్కడ చదువుకునే అమాయక పిల్లల భవిష్యత్తును సైతం పణంగా పెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు స్కూల్ యాజమాన్యం ఆరోపణలు, మరోవైపు స్థల యజమానిగా బొర్రా జ్ఞానేశ్వర్ ఇచ్చిన వివరణలతో మంచిరేవుల స్కూల్ వివాదం సరికొత్త మలుపు తిరిగింది. హైప్రొఫైల్ ల్యాండ్ వివాదంగా మారిన ఈ వ్యవహారంలో మున్సిపల్ మరియు విద్యాశాఖ అధికారులు ఎలాంటి తుది చర్యలు తీసుకోబోతున్నారనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## వ్యాపారవేత్త వైశాఖ్ అనుమానాస్పద మృతి

బెంగళూరు: ప్రముఖ కన్నడ నటి, బిగ్‌బాస్ ఫేమ్ కృషి తాపండా నివాసంలో ఒక వ్యాపారవేత్త చనిపోయి కనిపించడం బెంగళూరులో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. స్థానిక పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం.. నటి స్నేహితుడైన 33 ఏళ్ల వైశాఖ్ అనే వ్యాపారవేత్త ఆమె ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం రాత్రి ఈ విషాద ఘటన జరగగా, సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన శాండల్‌వుడ్ వర్గాల్లో సైతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న బెంగళూరు పోలీసు అధికారుల వివరాల ప్రకారం.. ఘటనా స్థలంలో వైశాఖ్ మృతదేహం ఉరివేసుకున్న స్థితిలో కనిపించింది. గది మొత్తం క్షుణ్ణంగా పరిశీలించినప్పటికీ ఎలాంటి సూసైడ్ నోట్ లేదా మరే ఇతర ఆధారాలు పోలీసులకు లభించలేదు. దీంతో ఇది ప్రాథమికంగా ఆత్మహత్యే అని దర్యాప్తు అధికారులు నిర్ధారణకు వచ్చారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్ట్‌మార్టం నివేదిక ఆధారంగానే మృతికి గల కచ్చితమైన కారణాలు వెల్లడవుతాయని పోలీసు బృందం స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో ప్రధానంగా అందరి మదిలో మెదులుతున్న ప్రశ్న.. "ఆమె ఇంట్లో అతను ఎందుకు ఉంటున్నాడు? ఆమెకూ, అతనికీ ఉన్న సంబంధమేంటి?". ఈ అంశంపైపోలీసు వర్గాలు, దర్యాప్తు నివేదికల ఆధారంగా అందుతున్న సమాచారం మేరకు.. వైశాఖ్, నటి కృషి తాపండా ఇద్దరూ సన్నిహిత స్నేహితులు. వైశాఖ్ తన వ్యక్తిగత జీవితంలో నెలకొన్న తీవ్ర వివాదాల కారణంగా గత నెల రోజుల కిందట తన భార్యతో విడిపోయాడు. ఆ సమయంలో అతనికి ఆశ్రయం కల్పించే ఉద్దేశ్యంతోనే నటి తన ఇంట్లో ఉండటానికి అనుమతించినట్లు విచారణలో వెల్లడైంది. వీరి స్నేహం వెనుక మరేదైనా కారణాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, ఈ ఘటన జరిగిన సమయంలో నటి కృషి తాపండా ఇంట్లో లేరని పోలీసుల అధికారిక ప్రకటన ద్వారా స్పష్టమైంది. ఆమె ఇంట్లో లేని సమయం చూసి వైశాఖ్ ఈ అఘాయిత్యానికి పాల్పడటం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆమె తిరిగి వచ్చే సమయానికి లేదా ఇతరులు గమనించేలోపే ఈ ఘటన జరిగిందని పోలీసుల రికార్డులు సూచిస్తున్నాయి. విచారణలో భాగంగా నటి వాంగ్మూలాన్ని కూడా పోలీసులు రికార్డ్ చేసే అవకాశం ఉంది. మృతుడు వైశాఖ్ గత కొంతకాలంగా తీవ్రమైన మానసిక ఒత్తిడితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు, వైద్య వర్గాల ద్వారా తెలుస్తోంది. భార్యతో విభేదాలు, కుటుంబ సమస్యల కారణంగా తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లిన అతను.. బెంగళూరులోని ఒక స్థానిక ఆసుపత్రిలో మానసిక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నాడు.



## షటర్ల కేటాయింపులో నిజమైన అర్హులకు న్యాయం చేయాలి: దళిత నిరుద్యోగులు

### రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

### ఎంపికైన జాబితాను గోప్యంగా ఉంచుతున్నారని ఆరోపణ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** షట్టర్ల కేటాయింపులో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ బాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం రెండో రోజుకు చేరుకున్నాయి. కేటాయింపుల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, లబ్ధిదారుల ఎంపికలో పలువురు అనర్హులకు పెద్దపీట వేశారని ఆందోళనకారులు విమర్శించారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఉద్దేశపూర్వకంగానే బహిర్గతం చేయడం లేదని వారు ఆరోపించారు. స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిళ్ల మేరకే అధికారులు ఈ జాబితాను గోప్యంగా ఉంచుతున్నారని మండిపడ్డారు. తక్షణమే లబ్ధిదారుల వివరాలను ప్రకటించి, నిజమైన అర్హులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అర్హులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో ఇంజమూరి శ్రీనివాసులు, దున్న రమేష్, నేరటి మల్లేష్, రాజు, బాలరాజు, నారాయణమూర్తి, పి. శ్రీకాంత్, కమలశెట్టి నరేష్, కమల్శెట్టి నాగరాజు, జి. వెంకటయ్య, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## అత్తాపూర్ పోలీసుల చొరవ

### గంటలోనే తండ్రి చెంతకు చేరిన మూడేళ్ల బాలుడు



**గండిపేట(క్రైం మిర్రర్):** తప్పిపోయిన ఒక మూడేళ్ల బాలుడిని అత్తాపూర్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి, కేవలం ఒకే ఒక్క గంటలో సురక్షితంగా అతని తండ్రి చెంతకు చేర్చారు. ఈ ఘటన స్థానికంగా పోలీసులపై ప్రశంసల జల్లు కురిపించింది. పోలీసుల కథనం ప్రకారం... శుక్రవారం మధ్యాహ్నం సుమారు 3:30 గంటల సమయంలో ముబైర్ ఖురేషి అనే స్థానికుడు, కేశవగిరి మసీదు సమీపంలో ఒంటరిగా ఏడుస్తూ కనిపించిన షేక్ అయాజ్ (3 సంవత్సరాలు) అనే బాలుడిని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అప్పగించాడు. బాలుడు చిన్నవాడు కావడంతో తన వివరాలు చెప్పలేకపోయాడు. దీనితో అత్తాపూర్ హెడ్ కానిస్టేబుల్ ఇంతియాజ్, ఏఎస్ఐ కుమార్ తక్షణమే స్పందించారు. బాలుడి ఫోటోను తీసుకుని స్థానిక పోలీస్ వాట్సాప్ గ్రూపులతో పాటు ఎం.ఎం. పహాడీ, 9-నెంబర్, చింతల్‌మెట్, ఇమాద్ నగర్ వంటి స్థానిక వాట్సాప్ గ్రూపులలో విస్తృతంగా షేర్ చేశారు. మరోవైపు బాలుడి ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సమయంలోనే, అతని తండ్రి ఫారూఖ్ (ఎలక్ట్రీషియన్) పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. ఎం.ఎం. పహాడీలోని నియాజ్ బేగం మసీదుకు నమాజ్ కోసం కుటుంబంతో సహా వెళ్ళినప్పుడు, పొరపాటున బాలుడు మసీదు వెలుపల ఉండిపోయాడని, తాము లోపల వెతుకుతుండగా స్నేహితుల వాట్సాప్ గ్రూప్‌లో తన కుమారుడి ఫోటో చూసి వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చానని తండ్రి తెలిపాడు. పోలీసులు బాలుడి తండ్రి గుర్తింపును పూర్తి స్థాయిలో ధృవీకరించుకున్న అనంతరం, సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో బాలుడిని సురక్షితంగా తండ్రి ఫారూఖ్‌కు అప్పగించారు. కుమారుడిని గంట వ్యవధిలోనే వెతికి అందించినందుకు తండ్రి పోలీసులకు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. అత్తాపూర్ పోలీసుల తక్షణ స్పందనను, సాంకేతికతను ఉపయోగించుకున్న తీరును స్థానికులు అభినందించారు.

## శంషాబాద్--షాబాద్ రహదారి పూర్తి చేయాలని నర్కుడ గ్రామ యువత భారీ ధర్నా





**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** శంషాబాద్--షాబాద్ నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ నర్కుడ గ్రామ యువత ఆధ్వర్యంలో నర్కుడ హనుమాన్ దేవాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో పాల్గొని రహదారి పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నవంబర్ 2024లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ శంకుస్థాపన చేసిన ఈ రహదారి పనులు దాదాపు రెండేళ్లు గడిచినా పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళనకారులు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రహదారి కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్, శంషాబాద్ మండల మాజీ జెడ్పీటీసీ బూర్కుంట సతీష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యేతో పాటు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. పది రోజుల్లోగా పనులు ప్రారంభించి పూర్తి చేసే చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో బీజేపీ నాయకులు నానవల్ల కుమార్ యాదవ్, మహేష్ గౌడ్, బిఆర్ఎస్ నర్కుడ గ్రామ అధ్యక్షుడు మహేష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ లింగం శ్రీశైలం, మంకాల వినోద్, చెంగలి సాయికృష్ణ, గాజుల సతీష్, ప్రమోద్, సుధాకర్, మహేష్ తోట, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బూర్కుంట నాగేష్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామస్థులు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాకు మద్దతు తెలిపారు.

# ప్రజలకు శాస్త్రీయ దృక్పథాన్ని చేరవేయడంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర





### ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు శాస్త్రీయ దృక్పథాన్ని చేరవేయడంలో కమ్యూనిస్టులదే కీలక పాత్ర అని, ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొటాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి--వికారాబాద్ జిల్లాల శిక్షణ తరగుతలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, సమాజంలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడం, మూఢనమ్మకాలను నిర్మూలించడం కమ్యూనిస్టు ఉద్యమం ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రపంచంలో మనిషి పుట్టుకకు సంబంధించిన వాస్తవాలను మత విశ్వాసాల ఆధారంగా కాకుండా, శాస్త్రీయ పరిశోధనల ఆధారంగా ప్రజలకు తెలియజేస్తున్నది కమ్యూనిస్టు ఉద్యమమేనని పేర్కొన్నారు. శాస్త్రవేత్తల పరిశోధనల ప్రకారం ఆధునిక మానవ జాతి మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయని, అక్కడి నుండి ప్రపంచవ్యాప్తంగా మానవుడు విస్తరించాడని వివరించారు. శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. దేశ, ప్రపంచ రాజకీయ పరిణామాలను విశ్లేషిస్తూ, సామ్రాజ్యవాద, కార్పొరేట్ విధానాలు ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. కార్మికులు, రైతులు, యువత, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం వామపక్ష ఉద్యమాలు నిరంతరం పోరాడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, నిరుద్యోగాన్ని పెంచడం, నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో విఫలం కావడం, ప్రజాస్వామ్య హక్కులను బలహీనపరిచే చర్యలను ప్రభుత్వం కొనసాగిస్తోందని అన్నారు. కార్మికుల దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్‌లు (నాలుగు నల్ల చట్టాలు) తీసుకొచ్చిందని తీవ్రంగా విమర్శించారు. ఈ చట్టాల ద్వారా పని గంటలు పెంచడం, ఉద్యోగ భద్రతను బలహీనపరచడం, యాజమాన్యాలకు అధిక అధికారాలు కల్పించడం, ట్రేడ్ యూనియన్ హక్కులను పరిమితం చేయడం, కార్మికుల సంక్షేమాన్ని దెబ్బతీయడం వంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని ఆరోపించారు. ఈ నాలుగు నల్ల చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు, రైతులు, యువత, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాడి ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలు, లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ, శాస్త్రీయ దృక్పథం, సామాజిక న్యాయం, సమానత్వ పరిరక్షణ కోసం కమ్యూనిస్టు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉదయం క్లాసు ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్ మధ్యాహ్నం క్లాసు ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యాయులు సింగ్ నరసింగరావు. క్లాసులకు హాజరై ప్రతినిధులకు బోధించారు. కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కే రామస్వామి, బుద్ధుల జంగయ్య , టి రామకృష్ణ, ముత్యాల యాదిరెడ్డి, ఓరుగంటి యాదయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఆర్ యాదగిరి, శంషాబాద్ మండల కార్యదర్శి నరగిరి తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 27-6-2026


# దళిత రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది గత ప్రభుత్వమే...

## అభివృద్ధిపై అవగాహన లేని ఎమ్మెల్యే సంజయ్...

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



ం క్రైమ్ మిర్రర్ కోరుట్ల, జూన్ 26: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ను అప్పుల ఊబిలోకి నెట్టింది గతంలో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు శుక్రవారం కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి లతో కలిసి జువ్వాడి కృష్ణారావు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కంటే ముందు పరిపాలించిన ముఖ్యమంత్రులందరు అభివృద్ధి పనుల కోసం అప్పులు చేసి ఉత్పదకగా రంగంలో పెట్టుబడి పెట్టారని కూడా కేవలం 69 వేల కోట్ల రూపాయలు మాత్రమే కానీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుండి టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి ఎన్ని రక్షణ పొట్ల రూపాయల అప్పు చేసింది తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజానీకాన్ని ప్రభుత్వానికి కట్టింది కలవకుండా కుటుంబం వారి సొంత వస్తువులు పెంచుకున్నారన్నారు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అవగాహనాలు ఏమిటో రాష్ట్ర ప్రభుత్వము పై దుష్ప్రచారం చేయాలని చెడు ఉద్దేశంతో మాట్లాడుతున్నారన్నారు తెలంగాణ రాష్ట్రం కరెంటు లేని రాష్ట్రంగా తాగునీరు లేని రాష్ట్రం సాగునీరు లేని రాష్ట్రం గురుకులాలు లేని రాష్ట్రం తెలంగాణ మెడికల్ కాలేజీలు లేని రాష్ట్రం తెలంగాణ అని గత పాలకులు 65 సంవత్సరాలు పాలించి తెలంగాణ రాష్ట్రాన్ని దరిద్రపు తెలంగాణగా మార్చాలని మాట్లాడడం హాస్యాస్పదమని అవగాహన చేయని అసమర్ధ ఎమ్మెల్యే కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు తెలంగాణ రాష్ట్రంలో గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రామగుండంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రం తో పాటు ఏడు రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసిన విషయం కల్వకుంట్ల సంజయ్ కి అవగాహన ఉండదని ఆయన తెలుసుకోలేడు 2004 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి ఉచిత విద్యుత్ ఫైల్ పై అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తొలి సంతకం చేసిన విషయం యావత్ తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అన్నారు రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అసలు కరెంటు లేదని రాష్ట్రంలో అని చెప్పడం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ విషయపరిజ్ఞానం లేదన్నారు దానితోపాటు సాగునీటి విషయాన్ని తీసుకుంటే ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం హాయంలో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిర్మించింది 1977 ప్రాంతంలోని కోరుట్ల మెట్పల్లి నియోజకవర్గానికి సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్నిదని ఈ విషయం అజ్ఞాని అయిన సంజయ్ కి తెలవదు అన్నారు కోరుట్ల నియోజకవర్గంలో వ్యవసాయ భూములను కాకతీయ కెనాల్ ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సస్యశ్యామలంగా చేసిందన్నారు దానితోపాటు తాగునీటి విషయానికొస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతి గ్రామానికి రక్షత మంచినీటి సరఫరా పథకాన్ని ఏర్పాటు చేసి గ్రామ బ్రాహ్మణ ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ఇంటింటికి మంచినీరు సరఫరా చేస్తుండగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో డబ్బులు దండుకోవాలనే ఉద్దేశంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిర్మించినటువంటి మంచినీటి ట్యాంకులను మిషన్ భగీరథ పేరు చెప్పి రంగులు వేసి వేలాది కోట్ల రూపాయలు కల్వకుంట్ల కుటుంబం దండుకుందన్నారు గురుకులాల విషయానికి వస్తే భారత ప్రభుత్వం ఇందిరా గాంధీ నాయకత్వంలో పీవీ నరసింహారావు మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదే మాదిరిగా 1983 సంవత్సరంలోనే కోరుట్ల నియోజకవర్గంలోని పెద్దాపూర్ లో బాలుర గురుకుల విద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కల్వకుంట్ల సంజయ్ డాక్టర్ చదివింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మించినటువంటి మెడికల్ కాలేజీల ద్వారానేనని గుర్తు చేశారు సంజయ్ కి అవగాహన లోకం ఎక్కువ అని కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఆయనకు కనిపించదని ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం ఎప్పుడూ చేస్తూనే ఉంటాడన్నారు కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమైతుందని కల్వకుంట్ల కుటుంబానికి రాష్ట్రాన్ని దోచుకోవడం దాచుకోవడం సాధ్యమవుతుందన్నారు సాధ్యమవుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ హయాంలో కోరుట్ల పట్టణంలో ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా చేస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన ఫిల్టర్ బెడ్ ను పూర్తిగా తొలగించిందన్నారు కోరుట్ల మెట్పల్లి మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండలాల్లో కాంగ్రెస్ పార్టీ హయాంలో విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యావ్యవస్థను పూర్తిగా అన్యాయం చేసిందని 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఒక్క డీఎస్సీ ని కూడా లేకపోవడం వల్ల అనేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయన్నారు ఈ విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ కౌన్సిలర్లు చిట్యాల లక్ష్మినారాయణ తోట గంగాధర్ రహీం కో అప్షన్ సభ్యులు గుండోజీ శ్రీనివాస్ నాయకులు పుప్పాల ప్రభాకర్ ఎడ్ల రమేష్ నేమూరి భూమయ్య వసిం ఆర్ భూమయ్య రియాజ్ ఏలిశెట్టి భూమరెడ్డి లక్ష్మణ్ సదానంద చారి లక్ష్మణ్ మహేష్ గంగాధర్ వాసిద్ సుమన్ మోహన్ రెడ్డి శేఖర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి సైదు గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ గండమల్ల ఉపేందర్ అకాల మృతి.. కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు

### పాడే మోసిన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు



క్రైమ్ మిర్రర్ పాలేరు

తిరుమలాయపాలెం, జూన్ 26: మండల జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేసిన సీనియర్ పాత్రికేయుడు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ సభ్యుడు గండమల్ల ఉపేందర్ ఇక లేరనే వార్త స్థానిక పాత్రికేయ లోకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణంతో గండమల్ల ఉపేందర్ కుటుంబంలో ఒక విషాద ఛాయలు అలముకున్నాయి.

**కన్నీటి వీడ్కోలు పలికిన తోటి జర్నలిస్టులు:** ఉపేందర్ మరణవార్త తెలియగానే టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ సభ్యులు, మండల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. శుక్రవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, కన్నీటి నివాళులర్పించారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కూరపాటి విజయకుమార్, గోవింద సురేష్, ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణతో పాటు పాత్రికేయ మిత్రులు ఎలిమల్ల శ్రీనివాస్, కామల్ల వీరయ్య, మేకల నాగరాజు గోవింద సురేష్ ఉబ్బని సుందర్ కొండా ఉపేందర్, ఎడవల్లి నాగరాజు, కూరపాటి ఉపేందర్, మెట్టు రుద్రరాజు ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ సుబ్లేడు మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్ టిఆర్ఎస్ మండల నాయకులు సందు రాజు ఐసయ్య తదితరులు ఉపేందర్ పార్థివదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయనతో గడిపిన క్షణాలను, వృత్తిపరంగా ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ తోటి జర్నలిస్టులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎల్లప్పుడూ నవ్వుతూ, అందరితో స్నేహపూర్వకంగా ఉండే ఉపేందర్ అంత చిన్న వయసులోనే దూరమవ్వడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు.

**అనాథలైన భార్యాపిల్లలు:**

ఉపేందర్ మృతితో ఆయన కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడింది. ఆయనకు భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి ఇక లేడనే విషయాన్ని తెలుసుకుని ఆ పిల్లలు ఏడుస్తున్న తీరు, భర్త భౌతికకాయంపై పడి భార్య రోదిస్తున్న దృశ్యాలు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించాయి. ఉపేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ఈ పుట్టెడు దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ మండల పాత్రికేయ లోకం తమ సెంటిమెంట్‌ను చాటుకుంది.

## శాంతి సామరస్యాలకు ప్రతీకగా పీర్ల పండుగ..

### కోదాడ పట్టణ సీఐ శివశంకర్ నాయక్

**కోదాడ, జూన్ 26 క్రైమ్ మిర్రర్ :** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులో నిర్వహించిన పీర్ల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కోదాడ పట్టణ సీఐ శివశంకర్ నాయక్, పట్టణంలోని ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది వేడుకలకు హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.పీర్ల దర్గాను సందర్శించిన పోలీసులు నిర్వాహకులు, భక్తులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పండుగ ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ తరపున అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలు పరస్పర సోదరభావంతో, శాంతియుతంగా పండుగను జరుపుకోవడం అభినందనీయమని సీఐ శివశంకర్ నాయక్ పేర్కొన్నారు. ప్రజల సహకారంతో పండుగ ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా కొనసాగుతోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, పీర్ల పండుగ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## బండ్లగూడలో ముదిరిన భూ వివాదం

### ఒకే స్థలానికి ఇద్దరు యజమానులు

### పోలీసులకు తలనొప్పిగా మారిన '400 గజాల' పంచాయితీ



**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగీర్ పరిధిలోని సికిందర్‌గూడలో ఒకే స్థలంపై ఇద్దరు వ్యక్తులు హక్కులు క్లెయిమ్ చేసుకుంటుండటంతో తీవ్ర భూ వివాదం రాజుకుంది. సర్వే నంబర్ 1పీ లోని 400 గజాల స్థలం చుట్టూ తిరుగుతున్న ఈ వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ స్థలం విషయంలో బిల్డర్ రాజశేఖర్ రెడ్డి ఒకవైపు, మాజీ వార్డ్ మెంబర్ నరేందర్ మరోవైపు యాజమాన్య హక్కులు తమవేనంటూ వాదనకు దిగారు. వివాదాస్పద స్థలం వద్దకు చేరుకున్న ఇరువర్గాలు వేర్వేరుగా మీడియాతో మాట్లాడుతూ ఒకరిపై ఒకరు ఘాటుగా ఆరోపణలు చేసుకున్నారు. బిల్డర్ రాజశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... సదరు స్థలానికి సంబంధించి తమ వద్ద అన్ని చట్టబద్ధమైన పత్రాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అయినప్పటికీ మాజీ వార్డ్ మెంబర్ నరేందర్ కావాలనే తప్పుడు పత్రాలతో తనను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, మాజీ వార్డ్ మెంబర్ నరేందర్ ఈ ఆరోపణలను తిప్పికొట్టారు. బిల్డర్ రాజశేఖర్ రెడ్డి కంటే ముందుగానే తానే ఈ స్థలాన్ని కొనుగోలు చేశానని వెల్లడించారు. రాజశేఖర్ రెడ్డికి ఈ స్థలాన్ని విక్రయించిన పాత యజమానులే, అంతకుముందు తనకూ విక్రయించారని సంచలన విషయం బయటపెట్టారు. ఈ దగాకోరు వ్యవహారంపై తాను ఇప్పటికే రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు నరేందర్ పేర్కొన్నారు. ఎవరి వద్ద చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ పత్రాలు ఉంటే వారికే స్థలం చెందుతుందని, ఇందులో దాచడానికి ఏమీ లేదని ఇరువర్గాలు స్పష్టం చేశాయి. అసలు వాస్తవాలు ఏంటనేది చట్టం, న్యాయపరంగానే తేలాలని ఇరుపక్షాలు డిక్లేర్ చేశాయి. ఒకే 400 గజాల ప్లాట్‌కు ఇద్దరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో యాజమాన్య హక్కు తమదేనని వాదిస్తుండటంతో ఈ కేస్ రాజేంద్రనగర్ పోలీసులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఇందులో అసలు యజమాని ఎవరు? ఎవరి పత్రాలు అసలైనవి? ఎవరివి ఫోర్జరీ లేదా డబుల్ రిజిస్ట్రేషన్ అనేది తేల్చడానికి పోలీసులు లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు.

## చెన్నారం గ్రామంలో అంగరంగ వైభవంగా మొహరం పండుగ

### పీర్లతో ఊరేగింపు, ఆకట్టుకున్న వేషాలు.. భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ



**క్రైమ్ మిర్రర్ పాలేరు :** నేలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామంలో మొహరం పండుగను గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. హిందూ, ముస్లిం భేదం లేకుండా గ్రామ ప్రజలంతా కలిసిమెలిసి పీర్ల పండుగలో పాల్గొని మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు.మొహరం మాసం సందర్భంగా గ్రామంలోని పీర్ల చావిడి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అలంకరించిన పీర్లతో గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, బ్యాండ్ మేళాల నడుమ యువకులు "యా హుస్సేన్, యా అలీ" అంటూ నినాదాలు చేస్తూ పీర్లను ఊరేగించారు. మహిళలు, చిన్నారులు పీర్లకు దండం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు.పండుగలో భాగంగా యువకులు వేషాలు వేసి అందరినీ అలరించారు. ప్రత్యేకంగా వేషగాళ్ల విన్యాసాలు గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డప్పు చప్పుళ్లకు అనుగుణంగా వేసిన నృత్యాలు చూపరులను మంత్రముగ్ధుల్ని చేశాయి. చిన్నారులు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ వేషధారణలతో ఉత్సాహంగా పాల్గొన్నారు."మా గ్రామంలో మొహరం పండుగను కులమతాలకు అతీతంగా జరుపుకుంటాం. పీర్ల పండుగ అంటే మాకు గ్రామ పండుగే. అందరం కలిసి చేస్తాం అని గ్రామ పెద్దలు తెలిపారు. పండుగ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి పీర్లకు బియ్యం, బెల్లం, నైవేద్యాలు సమర్పించారు. రాత్రి పీర్ల చావిడి వద్ద ఫాతెహా కార్యక్రమం నిర్వహించి, అన్నదానం చేశారు.చెన్నారం గ్రామంలో తరతరాలుగా వస్తున్న ఈ ఆనవాయితీని భావితరాలకు అందించాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు. మొహరం పండుగ మత సామరస్యానికి, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ముజావర్ ఎస్కే మదర్ తెలిపారు పేర్కొన్నారు.

# మహేశ్వరంలో ఫ్యూచర్ సిటీ జె ఎ సి అత్యవసర సమావేశం...!

## కన్న తల్లిని మరచి ....చిన్నమ్మకు సహాయం చేసినట్టుంది...!

సంకలో పిల్లను పెట్టుకొని ఊరంతా వెతికినట్టుంది --- ఫ్యూచర్ సిటీ జె ఎ సి

ఫ్యూచర్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న మహేశ్వరాన్ని ఎందుకు కలపడం లేదు...?

మహేశ్వరం లో ఉన్న 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని డిమాండ్...!

స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి కి నల్ల బ్యాచ్ లు,నల్ల జండాలతో నిరసన తెలుపుతం--- జె ఎ సి

ఫ్యూచర్ సిటీ లో కలుపుకుంటే ఉద్యమాన్ని మరింత ప్రభావితం చేస్తాం --- జె ఎ సి ఎచ్చరిక

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** కూతవేటు దూరంలో ఉన్న మహేశ్వరాన్ని మరిచి ఎక్కడో దూరంగా ఉన్న గ్రామాలను భారత్ ఫ్యూచర్ సిటీలో కలిపారు. వచ్చిన గెజిట్లో దూరంగా ఉన్న గ్రామాలను పేర్లు ఉన్నాయి కానీ పక్కనే ఉన్న మహేశ్వరం లో ఉన్న 33 గ్రామాల పేర్లు మాత్రం లేవు వెంటనే మహేశ్వరంలో ఉన్న 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి మండిపడ్డాడు.అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష నాయకులు కోరారు. మహేశ్వరం మండలం లోని కర్నాటి మనోహర్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి, ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ...ఎక్కడో కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలను ఫీచర్స్ సిటీ లో కలిపినప్పుడు పక్కనే ఉన్న మహేశ్వరం మండలంలో ఉన్న గ్రామాలను ఎందుకు కలపడం లేదని వారు ప్రశ్నించారు. మహేశ్వరం లో ఉన్న గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపకుండా స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచులు అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. మహేశ్వరం అభివృద్ధి చెందడం సబితా ఇంద్రారెడ్డి ఇష్టం లేదు అని వారుఎద్దేవ చేశారు. మహేశ్వరంలో అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్న అని చెప్పిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపితే అభివృద్ధి జరుగుతుందా కలపకపోతే అభివృద్ధి జరుగుతుందా..? వారే చెప్పాలని ఎందుకు ఫ్యూచర్ సిటీలో కలపకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో వివరణ ఇవ్వాలని తెలిపారు. లేనిపక్షంలో నేడు జరిగే కేటీఆర్ కార్యక్రమానికి భారీ ఎత్తున పాల్గొని నల్ల జండాలతో, బ్యాచ్ లతో నిరసన తెలుపుతామని హెచ్చరించారు.మహేశ్వరం లోని



గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపకుండా అడ్డుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు నాయకులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని వారన్నారు. మన భవిష్యత్తు తరాల కోసం మన పిల్లల కోసం ఫ్యూచర్ సిటీలో గ్రామాలు కలిపితే మన భూములు రేట్లు పెరిగి గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్ని పార్టీల నాయకులు జేఏసీ ద్వారా ఏర్పడి ఉద్యమాలు చేస్తుంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం తమాషాగా నవ్వుకుంటున్నారని వారు అన్నారు. ఫ్యూచర్ సిటీలో మహేశ్వరంలో ఉన్న గ్రామాలు కలిపే వరకు ఎంతటి పోరాటమైన చేస్తామని అవసరమైతే బిఆర్ఎస్ నాయకులను ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి మహేశ్వరంలోని గ్రామాలను ఫ్యూచర్ సిటీ లో కలపాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు జేఏసీ నాయకులు ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం చేయాలని అప్పటి వరకు జేఏసీ నాయకులు కలిసి అందరం పోరాటం చేయాలని వారు తీర్మానం చేశారు. త్వరలోనే భవిష్యత్తు ప్రణాళిక విధివిధానాలు ఖరారు చేసి ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం గ్రామాలను కలిపేవరకు పోరాటం చేస్తామని అన్నారు. ఫ్యూచర్ సిటీ అంటే మహేశ్వరం మహేశ్వరం అంటే ఫ్యూచర్ సిటీ అలాంటి ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం కలపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మహేశ్వరంలో ఉన్న గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపకుండా కావాలని అడ్డుకుంటూ కుట్ర చేస్తున్నారని వారి కుట్రలన్నీ బయటపెట్టి ప్రజా క్షేత్రంలో వారిని చరిత్ర హీనులుగా చేస్తామని అన్నారు. అందరం పోరాటం చేసి ముఖ్యమంత్రి వరకు వెళ్లి సమస్యను పరిష్కారం చేసుకోవడానికి సమిష్టిగా అందరం కృషి చేస్తామని అప్పటివరకు అందరం కలిసి పోరాటం చేస్తామని జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి అన్నారు. జేఏసీ నాయకులు కర్నాటి మనోహర్, దత్తు నాయక్, సర్పంచ్ గోపాల్ నాయక్, దేవేందర్ నాయక్, రాజు నాయక్, బిజెపి నాయకులు సుదర్శన్ యాదవ్, రెడ్మీ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయం చేసుకునే జీవనం కోనసాగిస్తున్న భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముతున్న ప్రభుత్వం

గత 22 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న భూ నిర్వాసితులు

71 రోజులుగా రావిర్యాల జెన్నాయి గూడ రైతులు --- న్యాయం కోసం రిలే నిరాహార దీక్షలు

ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని అందించాలని రైతుల వేడుకోలు

రైతులకు న్యాయం చేయకుంటే ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమే...!

ఫ్యాబ్ సిటీ భూ పోరాట సమితి అధ్యక్షుడు గోదాసు నరసింహ హెచ్చరిక...

**మహేశ్వరం జులై 26 ( క్రైమ్ మిర్రర్):** ఫాబ్ సిటీలో భూములు కోల్పోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ...అయ్యా ముఖ్యమంత్రి రావిర్యాల జెన్నాయి గూడ రైతుల గోస పట్టించుకోరా..అని రైతులు ప్రశ్నిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిర్యాల,జెన్నాయి గూడ ఫ్యాబ్ సిటీ రైతులు తమకు న్యాయం చేయాలంటూ గత 71 రోజులుగా పోరాటం చేస్తున్న కనీసం ఏ ఒక్క రాజకీయ నాయకులు పట్టించుకోకపోవడం నిజంగా దారుణమంటూ ఆ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. 22 సంవత్సరాల క్రితం వ్యవసాయం చేసుకుంటున్న రైతుల వద్ద నుండి భూమిని అప్పటి ప్రభుత్వం తీసుకొని రైతులకు భూమి స్థానం అని చెప్పి కాలయాపన చేసుకుంటూ వచ్చింది. రైతులు మాత్రం అప్పటినుండి ప్రభుత్వాలు మారినా మాకు న్యాయం చేయాలంటూ రైతులు పోరాటం చేస్తూనే ఉన్నారు. రైతులు పోరాటం ఫలించిందో ఏమో కానీ గత ప్రభుత్వం రైతులకు ఎకరాకు 150 గజాల చొప్పున ప్లాట్లు టోకెన్ జారీ చేశారు. ఆ రైతుల సంతోషం కాస్త ఆవిరై మళ్ళీ మొదటికి వచ్చింది. ప్రభుత్వం కూడా అలాగే కాలయాపన చేయడంతో రైతులు మళ్లీ రోడ్డు ఎక్కి పోరాటం మొదలుపెట్టారు. ఇప్పటి ప్రభుత్వం స్పందించి రైతులకు పట్టాలు చేసి రిజిస్ట్రేషన్ కూడా చేసి ఇస్తామని హామీ ఇచ్చి ఒక ఇద్దరికీ నలుగురికి రిజిస్ట్రేషన్ చేసి మళ్ళీ ఆపివేయడంతో రైతులు మళ్లీ పోరాటం మొదలుపెట్టారు. ఎవరో ఒకరు కేసు వేయడంతో ఆగిపోయిందని అధికారులు చెప్పారు. ఇక అప్పటినుండి దాదాపుగా 71 రోజుల నుండి రైతులు వరకు ఇస్తామన్న భూమిలోనే టెంట్ వేసుకొని అక్కడే వంటవార్పు చేసుకుని ఉంటున్నారు. ఎండకు ఎండి వాన కు తడిసి చలికి వణుకుతూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఇప్పుడు వారు ఉంటున్న భూమిని కూడా వేరే ఒక ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పింది.. అటు పోలీసులు ఇక్కడి నుండి వెళ్ళిపోవాలంటూ బెదిరింపులు మరోవైపు ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం వచ్చి స్థలం ఇక్కడ కంపెనీ పెట్టుకుంటా మంటూ ఖాళీ చేయాలని వాళ్లు బెదిరింపులు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు బిక్కుబిక్కుమంటూ ధర్నా చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఏ ఒక్క రాజకీయ నాయకులు గాని అధికారులు కానీ పట్టించుకోవడంలేదని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాకు న్యాయం జరగకపోతే మేము ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటాము కానీ ఇక్కడి నుండి కథనం అంటూ రైతులు ముక్తకంఠంతో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ఆవేదనను తెలుసుకొని న్యాయం చేయాలని రావిరాల రైతులు ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు.




# పామాయిల్ సాగు తెలంగాణ రైతాంగానికి వరం

దేశానికే పామాయిల్ హబ్ గా మారనున్న తెలంగాణ

తెలంగాణ లో 2.94 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు

నేషనల్ మిషన్ ఆన్ ఏడిబుల్ ఆయిల్స్ పథకంలో దేశంలోనే తొలి స్థానంలో తెలంగాణ

ఎన్టీఆర్ పాలనలో పామాయిల్ సాగుకు శ్రీకారం

రేవంత్ పాలనలో గేమ్ చేంజర్ గా పామాయిల్ సాగు

కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పామాయిల్ సాగు తెలంగాణ రైతాంగానికి వరంగా మారిందని దేశానికే ఆయిల్ ఫామ్ హబ్ గా తెలంగాణ రాష్ట్రం మారనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజక వర్గం వేంసూర్ మండలం కల్లూరు గూడెం వద్ద కొత్తగా నిర్మాణం చేస్తున్న పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ పూజ్యులు ఎన్టీఆర్ గారి చేతులమీదుగా పామాయిల్ సాగుకు శ్రీకారం చుట్టగానలబై ఏళ్లుగా చేస్తున్న కృషికి తగ్గట్టుగా ప్రస్తుతం రేవంత్ రెడ్డి పాలనలో పామాయిల్ సాగు విస్తరణలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచామని వెల్లడించారు.దేశ వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగులో ఉండగా నూనె గింజలు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణ చేయాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం నూనె గింజల ఉత్పత్తి పెంచేందుకు నేషనల్ మిషన్ ఆన్ ఏడిబుల్ ఆయిల్స్ పథకంలో

దేశ వ్యాప్తంగా 6.82 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయగా తెలంగాణ రాష్ట్రంలో 2.44 లక్షల ఎకరాల్లో 71,030 మంది రైతులు పామాయిల్ సాగు చేశారు.దేశ వ్యాప్తంగా 36 శాతం సాగు విస్తరణతో దేశంలోనే తెలంగాణ తొలి స్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల సంతోషం వ్యక్తం చేశారుప్రతి ఏడాది భారత దేశం 200 లక్షల టన్నుల వంట నూనెల దిగుమతులు కోసం రెండు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నూనెలు దిగుమతి చేసుకునే పరిస్థితులు ఉండగా కేంద్ర ప్రభుత్వం పామాయిల్ ఇంపోర్ట్ టాక్స్ 44 శాతం పెంచితే దేశీయంగా రైతాంగానికి మద్దతు ధరలు పెరుగుతాయని స్వయం సమృద్ధి సాధించాలంటే కేంద్ర ప్రభుత్వం ఇంపోర్ట్ టాక్స్ పెంచాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను డిల్లీలో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.చీడ పీడలు లేకుండా కోతుల బెడద లేకుండా దీర్ఘ కాలం లాభాలు ఉండే పామాయిల్ సాగు వల్ల రైతులు తలరాత మారుతుందనీ మంత్రి తుమ్మల పేర్కొన్నారు.ప్రస్తుతం పామాయిల్ ఫ్రూట్ బంచ్ టన్ను గెలలు ధర 23,852 రూపాయలు ఉందని రానున్న రోజుల్లో పాతిక వేల రూపాయలు ధర ఉండేలా అవకాశం ఉందని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ఉండగా సిద్దిపేట జిల్లా నర్మెట్ట లో పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ రైతులకు అందుబాటులో ఉండగా ఖమ్మం జిల్లాలో కల్లూరు గూడెం ..కొణిజర్ల గద్వాల జిల్లా బీచ్ పల్లి ములుగు జిల్లా ఇంచర్ల పెద్దపల్లి వనపర్తి జిల్లాల్లో పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి తుమ్మల తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రైతు భరోసా రైతు భీమా పథకం ఉచిత విద్యుత్ సరఫరా తో పామాయిల్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణ చేస్తే తెలంగాణ లో గ్రీన్ కవర్ పెరగటంతో పాటు రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో గేమ్ చేంజర్ గా పామాయిల్ సాగు మారుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా రైతులు పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి తుమ్మల రైతాంగాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.